సాక్షి 24|7

తూర్పుగోదావరి

శనివారం

19-8-2017

● భళారే విచిత్రం



కాకినాడలోని జె.రామారావుపేట మార్కెట్ వీధిలో హడావుడిగా చేస్తున్న కాలువ నిర్మాణ పనులు

నేడు ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం... విభిన్నమైన అంశాలపై కెమేరా క్లిక్‌మంటే ... ఆ చిత్రం లోకం మెచ్చేదైతే ఆ ఫొటో గ్రాఫర్‌కు అవార్డుల పంటే. అంతవరకూ బాగానే ఉంది. ఆ కెమేరా కన్నుకు పురస్కారం ఇవ్వాల్సిందే... మరి వి... 'చిత్రం' వీక్షించండి...ఈ చిత్రంలో కనిపిస్తున్నది కార్మికులు ... కష్టం ... వర్షంలోనూ తదేక దృష్టితో పని చేస్తున్నారు... ఇందులో శ్రమైక జీవన సౌందర్యం ఉట్టిపడుతోందని అనుకుంటే పొరపాటే...! ఇది ఎన్నికల జిమ్మిక్కు. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికలు రాగానే రాష్ట్ర సర్కారుకు అభివృద్ధి గుర్తుకు వచ్చినట్టే ... కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల గంట కోర్టు ఆదేశాలతో మోగగానే ఇక్కడా అభివృద్ధి గుర్తుకు వచ్చేసింది. అందుకే సునామీ వచ్చినా సరే మా 'చెత్త'శుద్ధిని చూపించుకుంటామంటూ ఇదిగో ఇలా కాలువ పనుల నుంచి రహదారుల మరమ్మతు పనుల వరకూ అన్నీ చేసేస్తామంటూ ఓటు బ్యాంకు అడుగులు వేస్తున్నారు. ఆ చిత్రాలు మరిన్ని చూడాలనుకుంటున్నారా...

8,9 లో..

భూ... బాగోతం



కాకినాడ సత్యవతి కాలనీలో ఆక్రమించిన చెరువు గర్భం ఇదే..

1 కాకినాడలో రూ.3 కోట్లు విలువైన 2 వేల చదరపు గజాలు

2 తెలుగు తమ్ముళ్ల కబ్జాల పర్వం

3 జగన్నాథపురం సత్యవతి కాలనీలో అన్యాక్రాంతం

4 చెరువు స్థలం ఆక్రమించినా పట్టించుకోని అధికారులు

5 కాకినాడ నగర ఎమ్మెల్యే అనుచరుల ధాష్టీకమిదీ...

కాకినాడ మున్సిపాల్టీలో అధికార పార్టీ అనుచరులదే హవా... ఎమ్మెల్యే అండ చూసుకొని దండుకోవడమే కాకుండా దౌర్జన్య కాండకు పాల్పడి ఆక్రమణలకు దిగడంతో అర్హులు అల్లాడిపోతున్నారు. ఈ అక్రమాలకు ఓటుతో ఎక్కడ బుద్ధి చెబుతారోనని భయం కూడా లేకుండా పోయింది.

సాక్షి, కాకినాడ : అధికార దాహం అర్హులైన పేదల భూములను మింగేస్తోంది. పేదలకు ఇవ్వాల్సిన పట్టా భూములు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఆక్రమణల చెరలో చిక్కుకున్నాయి. స్థానిక శాసన సభ్యుని అండదండలు వారికి పుష్కలంగా ఉండటంతో అడ్డాకు అదుపులేకుండాపోతోంది. కోట్ల విలువైన భూమిని పేదలకు పంచకుండా తెలుగు తమ్ముళ్ల వాటాలు వేసుకుని ఇళ్ల

- మిగతా 2లో ▸

ఓటుతో కాపుల సత్తా చాటండి



- వివరాలు 7 లో


ఆ మంత్రిని తొలగించాల్సిందే



- వివరాలు 7 లో

కార్పొరేషన్ ఎన్నికలపై కార్యాచరణ

- నేడు వైఎస్సార్‌సీపీ విస్తృత సమావేశం
- హాజరుకానున్న పార్టీ ప్రముఖులు



కాకినాడ : కార్పొరేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అవసరమైన కార్యాచరణకు సమాయత్తమవుతోంది. 48 డివిజన్లకుగాను మెజార్టీ స్థానాలతోపాటు మేయర్ పీఠాన్ని గెలుచుకునేందుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు పార్టీ ముఖ్య నేతలంతా శనివారం సమావేశం కానున్నారు. కాకినాడ సినిమా రోడ్డులోని పద్మనాభ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి, ఎంపీ వి.విజయసాయి రెడ్డి, జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మరో సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, కార్పొరేషన్ ఎన్ని కల పర్యవేక్షకులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ్యం, ప్రచారాలుపై పార్టీశ్రేణులకు దిశ, నిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్‌లతో ఎన్నికలను ఎదుర్కొనే అంశంపై చర్చించనున్నారు. నంద్యాల ఎన్నికల్లో అధికార బలాన్ని ఉపయోగించి ఓటర్లను మభ్యపెట్టడం, మద్యం, మందు పంపిణీ, వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండే కార్యకర్తలపై దాడులు, వేధింపుల నేపథ్యంలో ఇక్కడి ఎన్నికలపై పార్టీ శ్రేణులతో చర్చించి దిశ, నిర్దేశం చేయనున్నారు. ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సిన అవసరంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తూర్పు, పశ్చిమ, విశాఖ జిల్లాలతోపాటు మరికొన్ని ప్రాంతాల నుంచి కూడా నియోజకవర్గాల కో–ఆర్డినేటర్లు హాజరవుతారని, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు 'సాక్షి'కి చెప్పారు. ఈ సమావేశానికి పార్టీ ముఖ్యనేతలంతా విధిగా హాజరుకావాలని కోరారు.

'ఓటు' అడిగే హక్కు కాంగ్రెస్, టీడీపీలకు లేదు

- కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయం తథ్యం
- మాజీ మంత్రి ముత్తా, కో–ఆర్డినేటర్ శశిధర్

కాకినాడ :

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించిన, అవినీతి ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ పేర్కొన్నారు. స్థానిక హెలికాన్ టైమ్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరు మాట్లాడుతూ కాకినాడను తాము అభివృద్ధి చేశామంటే తామే అభివృద్ధి చేశామంటూ కాంగ్రెస్, టీడీపీలు చేస్తున్న ప్రచారం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడచిన 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధికి ఎవరు రూపకల్పన చేశారో వాస్తవాలు పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. రహదారుల విస్తరణ, మూడు ఫ్లై ఓవర్ల నిర్మాణం, రాజీవ్ గృహకల్ప సహా ఎన్నో కార్యక్రమాలు తన హయాంలో రూపుదిద్దుకున్నవేనని ముత్తా పేర్కొన్నారు. ఇద్దరు ముగ్గురు పెట్టుబడిదారుల కోసం యాంకరేజ్ పోర్టుపై ఆధారపడ్డ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్, చిత్రంలో మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ,

ఎంతోమంది కార్మికులను రోడ్డున పడేసింది ఎవరని ముత్తా గోపాలకృష్ణ ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల ద్వారా సమాంతర వ్యవస్థను నడుపుతూ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. పేదలకు దక్కాల్సిన పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డులకు కూడా సొమ్ములు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. జన్మభూమి కమిటీల అస్తవ్యస్త విధానాలను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అంగీకరించారని పేర్కొన్నారు. కాకినాడకు డంపింగ్ యార్డును ఏర్పాటు చేయలేకపోయారని, డ్రైనేజీ వ్యవస్థ గందరగోళంగా ఉందని, ట్రాఫిక్ సమస్యను గాలికి వదిలేశారంటూ ధ్వజమెత్తారు. పిఠాపురం రాజా స్థలాలు, పోర్టు భూములు, పైడా ట్రస్ట్ భూముల కబ్జాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గృహకల్ప మరమ్మతులకు రూ.10 వేలు ఇచ్చినట్టు ప్రకటించి నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి విదలచ్చకుండా ఉత్తుత్తి ప్రచారం నిర్వహిస్తున్నారంటూ ధ్వజమెత్తారు.

సిటీ కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించకుండా తెలుగుదేశం ప్రభుత్వం మోకాలడ్డిందని, చివరకు న్యాయస్థానం జోక్యంతో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించగలదని ముత్తా శశిధర్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ): రాజమహేంద్రరం ఆఫీసర్స్ క్లబ్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. అండర్–13, అండర్–15 విభాగాల్లో బాలురు, బాలికలు, సింగిల్స్, డబుల్స్‌లో ఇద్దరేసి చొప్పున సెమీఫైనల్‌కు చేరుకున్నారు. శనివారంతో ఈ టోర్నమెంట్ ముగియనుంది. ఈ పోటీల విజేతలను జాతీయస్థాయికి పంపనున్నారు. నగరంలోని భాను పిడుగు స్టేడియం, ఆఫీసర్స్ క్లబ్, కేఎస్ఎన్ స్టేడియంలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బ్యాడ్మింటన్ ఇండియన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్య చౌదరి, కొడాలి తనూజ, బెజవాడ వెంకట్, ఎన్.సత్తిరెడ్డి పాల్గొన్నారు.

వర్గ విభేదాల నడుమ టోర్నమెంట్

రాష్ట్రస్థాయిలో జరుగుతున్న షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇరువర్గాల నడుమ విభేదాలతో




హోరాహోరీగా సాగుతున్న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కొనసాగుతోంది. దీనికి ప్రధాన కారణం టోర్నమెంట్‌లో ఎవరికివారు పైచేయి సాధించేందుకు ప్రయత్నించడమేనని తెలుస్తోంది. ఈ టోర్నమెంట్‌కు స్పాన్సర్స్ ద్వారా రూ.20 లక్షల వరకు వసూలు చేసినట్టు సమాచారం. ఈ సొమ్ములో రూ.2 లక్షల వరకు సొంత డప్పులు కొట్టుకునే విధంగా ఫ్లెక్సీలకు వెచ్చించినట్టు టోర్నమెంట్ నిర్వాహకుల్లో ఒకరు చెప్పారు. పోటీల నిర్వాహకుల్లో ఓ మహిళ ఆధిపత్యంతోనే వర్గ విభేదాలు చోటుచేసుకున్నట్టు సమాచారం.

కన్నుపడితే కమనీయ దృశ్యం

అమలాపురం టౌన్ : అయినవిల్లి మండలం విలస పోస్ట్ ఆఫీసులో సబ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న ముషిణి వెంకటేశ్వరరావు పిక్టోరియల్ ఫోటోగ్రాఫర్‌గా తీసిన 366 రంగులు, నలుపు తెలుపు ఛాయా చిత్రాలు జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శనల్లో చోటు చేసుకున్నాయి. ఇప్పటి వరకూ ఆయన 9 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కైవసం చేసుకున్నారు. 2016లో అమెరికాకు చెందిన ఇమేజ్ కొలీగ్ సొసైటీ నుంచి అవార్డు తీసుకున్నారు. ఏటి గట్టున పిల్లల ఆనందాన్ని ఇలా ఛాయా చిత్రంగా మలచిన తీరు ఎంతో కమనీయం.





ఏటిగట్టు... మనమిద్దరం జట్టు... ఆట పట్టు (అంతరచిత్రం) పిక్టోరియల్ ఫోటోగ్రాఫర్ ముషిణి వెంకటేశ్వరరావు

భూ... బాగోతం

మొదటి పేజీ తరువాయి

కట్టుకుంటున్నారు. అదేమిటని అడిగితే దౌర్జన్యానికి వెనుకాడటం లేదు. కాకినాడలోని జగన్నాథపురం మహాలక్ష్మీనగర్ మేకల కబేళాను ఆనుకుని ఉన్న స్థలాన్ని తెలుగు తమ్ముళ్లు ఓ మహిళను అడ్డుపెట్టుకుని ఆడుతున్న భూ బాగోతమిదీ.

20వ డివిజన్ జగన్నాథపురంలోని సత్యవతి కాలనీలో సుమారు 2 వేల చదరపు గజాల స్థలంలో చెరువు గర్భం విస్తరించి ఉంది. ఆ స్థలాన్ని ఆ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కళావంతులకు పంపిణీ చేసేందుకు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే స్థలాల పంపిణీలో జాప్యం జరగడంతో కళావంతులు అక్కడి నుంచి తరలిపోయారు. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతల కన్ను ఆ స్థలంపై పడింది. పల్లపు ప్రాంతంగా ఉన్న ఈ స్థలాన్ని మెరక చేయించారు. స్థలం చుట్టూ సరిహద్దులు నిర్ణయించి కాపలాదారులను ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన టీడీపీ కార్యకర్తలను పిలిచి... ఇది మనదే ఇళ్లు నిర్మించుకోండని హామీ ఇచ్చారు. ఒక్కో కార్యకర్తకు 30 నుంచి 40 చదరపు గజాల స్థలాన్ని పంపిణీ చేశారు. అంతేకాకుండా తాత్కాలికంగా రహదారులు నిర్మించారు. ఒకొక్కరి నుంచి రూ.40 వేల నుంచి 70 వేల వసూలు చేసినట్టు సమాచారం. దాదాపు 70 మంది నుంచి ఈ మామూళ్లు వసూలు చేశారనే ఆరోపణలు వినపడుతున్నాయి. నేతల హామీలను నమ్మి కార్యకర్తలు, సొమ్ములిచ్చిన ప్రజలు ఇళ్లు నిర్మించుకోవడం ప్రారంభించారు. ఇప్పటి వరకు దాదాపు 15 ఇళ్లు నిర్మించగా మరో ఆరు ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. భరోసాగా నిలిచిన మహిళ మాత్రం దాదాపు 100 చదరపు గజాల స్థలంలో పక్కా భవనాన్ని నిర్మించుకున్నారు.

సుప్రీం కోర్టు ఉత్తర్వులూ...బేఖాతరు...

చెరువులు, కుంటల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు తన తీర్పుల్లో ఘోషిస్తోంది. అయితే ఈ



కాకినాడ సత్యవతి కాలనీలో ఆక్రమణ స్థలంలో నిర్మించిన తాత్కాలిక రహదారులు



కాకినాడ సత్యవతి కాలనీలో చెరువు గర్భం మూసి అనధికారికంగా నిర్మిస్తున్న గృహాలు

చెరువు స్థలాన్ని అక్కడి టీడీపీ కార్యకర్తలు ఆక్రమించి నిర్మాణాలు చేసుకుంటున్నా, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్తు శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. కొంతమంది నుంచి ఇళ్ల పన్నును మున్సిపల్ శాఖ వసూలు చేస్తే... దాన్ని ఆధారం చేసుకుని విద్యుత్తు కనెక్షన్‌ను తీసుకున్నారు. రెండు సంవత్సరాల నుంచి రెవెన్యూశాఖ కాకినాడ, రూరల్ ప్రాంతంలో నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయలేదు. అయినా అక్కడి నిర్మాణాల వైపు ఈ శాఖల అధికారులెవరూ పట్టించుకోకపోవడం విశేషం.

రూ. 3 కోట్ల విలువైన స్థలం...

పెన్షనర్స్ పేరడైజ్‌గా భావిస్తున్న కాకినాడలో ఇళ్ల స్థలాలకు డిమాండ్ అధికంగా ఉంది. ఇక్కడ చదరపు గజం రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఉంటుందని అక్కడి ప్రజలు చెబుతున్నా రు. దాదాపు రూ.3 కోట్ల విలువైన ఆ స్థలాన్ని ఎమ్మెల్యే ఆదేశాలు, సూచనల మేరకు అక్కడి టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారు. ఈ విషయమై తహసీల్దారును వివరణ కోరగా...రెండు సంవత్సరాల నుంచి కాకినాడ, రూరల్ పరిధిలో నిరుపేదలకు పట్టాలు ఇవ్వలేదని, ఎక్కడా స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. ఈ స్థలం విషయమై వివరణ కోరగా తనకా విషయం తెలియదన్నారు.

- బతుకుతెరువుకు గల్ఫ్ వెళ్లిన వారిలో కొందరి విషాదాంతం
- మృతదేహాలు స్వస్థలం చేరడంలో విపరీతమైన జాప్యం
- గల్ఫ్ బాధితులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని కుటుంబాల వినతి

అయినవారికి దూరంగా.. అకాలంగా..



సౌదీలో చనిపోయిన రాంబాబు మృతదేహం కోసం ఎదురు చూస్తున్న కుటుంబీకులు. (అంతరచిత్రం) చిట్టూరి రాంబాబు(పాతచిత్రం)

అల్లవరం (అమలాపురం) :

పుట్టినగడ్డను వీడి బతుకుతెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళుతున్న బడుగుజీవుల్లో కొందరి బతుకులకు అక్కడే తెరపడుతోంది. ఇక్కడ చేసే కష్టమే అక్కడ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని, కొన్నేళ్లు అయినవారికి దూరమైనా.. వారికి మెరుగైన జీవితాన్ని ఇవ్వవచ్చని ఆశిస్తున్న వారు అది తీరకుండానే అకాలంగా, పరాయి సీమలో అసువులు బాస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో యజమానులైన షరాబులు పెట్టే హింసలను భరించలేక కొందరు, అక్కడకు వెళ్లాక ఆరోగ్యం క్షీణించి కొందరు మృ త్యువాత పడుతున్నారు. నకిలీ ఏజెంట్ల ద్వారా అక్కడికి వెళ్లి పడరాని కష్టాలు పడుతున్న వారూ, జైళ్ల పాలవుతున్న వారూ ఎక్కువే. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం అనేకులు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. పరదేశంలో, అర్థం కాని భాషతో వారిలో పలువురి పరిస్థితి దయనీయంగా మారుతుంది. ఆరోగ్యం క్షీణిస్తే ఆలనా పాలనా చూసే వారు ఉండక నరకయాతన పడుతున్నారు. కొందరైతే షరాబులు పెట్టే బాధలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

ఇవి కొన్ని విషాదాలు..



అయినవిల్లి మండలం రావిగుంటచెరువుకు చెందిన ఉందుర్తి శ్రీనుబాబు సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. రెండు నెలల్లో స్వదేశానికి తిరిగి వస్తున్న తరుణంలో రోడ్డు పనులు నిర్వర్తిస్తుండగా కారు ఢీకొని మరణించాడు. తనతో పాటు పనిచేసే కార్మికులు కుటుంబానికి సమాచారం అందించారు. జనవరి 12న శ్రీను మృతి చెందితే మృతదేహాన్ని స్వదేశానికి మార్చి 15న పంపించారు.

అల్లవరం మండలం దేవగుప్తం ఇందిరానగర్‌కు చెందిన కాగిత భాస్కరరావు (45) కువైట్‌లోగత ఏడాది మే 28 న మృతి చెందాడు. మూడేళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లిన భాస్కరరావు వారం రోజుల్లో స్వదేశానికి రానుండగా గుండెపోటు బలిగొంది. భాస్కరరావు మృతదేహం కోసం రెండు నెలలు వేచి చూడవలసి వచ్చింది. కాగా అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన చిట్టూరి రాంబాబు మూడు నెలల క్రితమే సౌదీ అరేబియాకు వెళ్లాడు. ఈ నెల 13న జీతం తీసుకోవడానికి కార్యాలయానికి వెళ్లిన రాంబాబు అక్కడే గుండెపోటుతో మరణించాడు. సమయానికి స్నేహితులు అందుబాటులో ఉంటే ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించేవారు.

కడసారి చూపు కోసం ఎడతెగని నిరీక్షణ

ఆత్మీయులను పోగొట్టుకున్న ఇక్కడి వారు కనీసం వారి మృతదేహాలను కంట చూసుకునేందుకు కూడా ఎన్నో కష్టాలు పడాల్సి వస్తోంది. ఎంతో కాలం నిరీక్షించాల్సి వస్తోంది. మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఆ విషయంలో విదేశాల్లో ఉండే ఇక్కడి వారికి అవగాహన లేకపోవడమూ ఆలస్యానికి కారణమవుతోంది. కాగా గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన జిల్లాకు చెందిన వారిని స్వదేశానికి రప్పించడంలో అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు కృషి అభినందనీయం. భారత విదేశాంగ శాఖ ద్వారా గల్ఫ్‌లోని ఇండియన్ ఎంబసీలకు సమాచారం అందించి మృతదేహాలు వచ్చేందుకు దోహదపడ్డారు. చిట్టూరి రాంబాబు మృతదేహాన్ని రప్పించేందుకూ ఆయన కృషి చేస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తెలుగువారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచిస్తున్నారు. కాగా పరాయిగడ్డపై మన వారికి విషాదాలు సంభవించినప్పుడు సత్వర సహాయచర్యలు తీసుకునేందుకు జిల్లాలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని గల్ఫ్‌కు వెళ్లిన వారి కుటుంబాలు కోరుతున్నాయి.

మృగాలు ముక్కున వేసుకునేలా..



బ్రిడ్జి కింద వృద్ధుని మృతదేహం

అల్లవరం (అమలాపురం) : అతడు.. ఎన్నడో ఏ తల్లో కన్నబిడ్డడే. బహుశా..కొందరు బిడ్డలకు తన రక్తాన్ని, అనురాగాన్ని పంచిన తండ్రే. బతుకు పడమటి పొద్దున మాత్రం.. అయినవారికి బరువయ్యాడు. 'కాగడా వేసి చూసినా మాలో అణుమాత్రం మానవత్వం కానరాదు' అన్నట్టు అంతిమ ఘడియల్లో అతడిని అనాథలా విడిచిపెట్టారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న పండు ముసలి వృద్ధుడ్ని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అల్లవరం మండలం బోడసకుర్రు వద్ద 216 జాతీయ రహదారి బ్రిడ్జి కింద భాగంలో వదిలి వెళ్లారు. గడ్డి పరచి పడుకోబెట్టి వెళ్లగా సాయంత్రానికి వృద్ధుడు కడ ఊపిరి విడిచాడు. వృద్ధుడిని ఎవరో విడిచి వెళ్లడం గమనించిన స్థానికులు తాము మధ్యాహ్నమే సమాచారం అందించినా పోలీసులు స్పందించ లేదంటున్నారు. వృద్ధుడిని ఎప్పుడూ ఈ పరిసరాల్లో చూడలేదంటున్నారు. ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి భర్త శ్రీను వృద్ధుడి మృతదేహాన్ని పరిశీలించి అధికారులకు సమాచారం అందించారు.

40 కేజీల గంజాయి పట్టివేత

ఇద్దరి అరెస్టు, రెండు బైక్‌ల స్వాధీనం



పట్టుబడ్డ గంజాయి, నిందితులతో అధికారులు, సిబ్బంది

రాజవొమ్మంగి (రంపచోడవరం) : విశాఖ జిల్లా నుంచి మోటార్ సైకిళ్లపై తరలిస్తున్న 40 కేజీల గంజాయిని రాజవొమ్మంగి పోలీసులు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్టు చేశారు. సీఐ వెంకట త్రినాథ్, ఎస్సై వెంకటనాగార్జున తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు మండలం బూదరాళ్ళ గ్రామానికి చెందిన మువ్వల వాసు, ప్రత్తిపాడు మండలం ఇ.గోకవరానికి చెందిన సారంగి రాజుబాబు చెరో మోటారు సైకిల్‌పై గంజాయి తరలిస్తుండగా రాజవొమ్మంగి శివారు లబ్బర్తి జంక్షన్ వద్ద పట్టుబడ్డారు. కొయ్యూరు మండలం గోడుపల్లి నుంచి ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితుల నుంచి రెండు మోటారు సైకిళ్ళు, రూ.80 వేల విలువైన 40 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయి రవాణాకు తూర్పు- విశాఖ జిల్లాల సరిహద్దు గ్రామం బోయపాడు నుంచి లబ్బరి మీదుగా దూసరపాము వద్ద ప్రధాన రహదారిని కలిపే రింగ్‌రోడ్‌ను (అడ్డదారిని) ఎంచుకొన్నారు. సీఐకి సమాచారం అందడంతో దారికాచి పట్టుకున్నారు. దాడిలో హెచ్‌సీ ప్రసాద్, పోలీసు సిబ్బంది ప్రసాద్, రామన్నదొర, మదన్, శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కేఆర్ విజయ, వీఆర్వో భారతి, ఎంపీటీసీ సభ్యుడు చీడి శివల ఆధ్వర్యంలో పంచనామా అనంతరం నిందితులను అడ్డతీగల కోర్టుకు తరలించారు.

పి.గన్నవరం చేరుకున్న గల్ఫ్ బాధిత మహిళ

- అక్కడి యజమానుల చేతిలో చిత్రహింసలు
- 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపిన సంఘ నాయకులు

పి.గన్నవరం : జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి, అక్కడ ఇంటి యజమానుల చేతిలో చిత్ర హింసలకు గురైన చెన్నూరి దుర్గ ఇండియన్ ఎంబసీ, స్థానిక ఎస్సై పి.వీరబాబుల చొరవతో గురువారం రాత్రి స్వగ్రామమైన పి.గన్నవరం చేరుకుంది. గల్ఫ్‌లో ఆమె పడుతున్న ఇబ్బందులపై గత జూలై 21న 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఆమెను భారత్‌కు రప్పించే విషయమై అప్పటివరకూ నాన్చుడు ధోరణిలో ఏజెంటుతో జరిగిన చర్చలు 'సాక్షి' కథనంతో ఊపందుకున్నాయి. 'సాక్షి'లో వార్తను చదవిన అమలాపురం ఎంపీ రవీంద్రబాబు సైతం ఇండియన్ ఎంబసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. దీంతో చివరికి ఆమె స్వగృహానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

పి.గన్నవరం అంబేడ్కర్ కాలనీకి చెందిన దుర్గ, ఆమె చిన్నమ్మ ముగ్గు వెంకటలక్ష్మిలను జీవనోపాధి నిమిత్తం గతేడాది నవంబర్ 10న పశ్చిమ గోదావరి జిల్లా వడలికి చెందిన మట్టపర్తి శామ్యూల్ అనే ఏజెంటు సౌదీ అరేబియాకు పంపించాడు. ఇద్దరినీ అక్కడ వేర్వేరు ఇళ్లలో పనిచేసేందుకు కుదిర్చాడు. మూడు నెలల తర్వాత దుర్గ అనారోగ్యానికి గురవడంతో ఆమెను యజమానులు చిత్ర హింసలకు గురిచేయడం ప్రారంభించారు. ఇండియాకు తిరిగి పంపించమని కోరితే రెండేళ్ల పాటు అగ్రిమెంటు ఉందని దుర్గను మరింతగా వేధించారు. దీంతో తనను ఎలాగైనా ఇక్కడి నుంచి రక్షించాలని ఇక్కడున్న కుటుంబ సభ్యులకు దుర్గ ఫోన్ చేసి, వాట్సాప్‌లో వేడుకోవడంతో కుమారుడు సత్యం ఫిర్యాదు మేరకు ఏజెంటుపై కేసు నమోదు చేశారు. చివరికి ఏజెంటు ద్వారా ఆమెను స్వదేశానికి రప్పించారు. కాగా గల్ఫ్‌లో తాను పడిన ఇబ్బందులను దుర్గ శుక్రవారం స్థానిక స్టేషన్‌లో ఎస్సై వీరబాబుకు వివరించింది. ఇంటి యజమానులు తీవ్రంగా కొట్టారని వాపోయింది. వారుపెట్టిన భాదలు తట్టుకోలేక గోడ దూకి అక్క డి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నానని వివరించింది. దుర్గ తిరి గి రావడంతో ఆమె తల్లిదండ్రులు ముగ్గు లక్ష్మి, నాగేశ్వరరావు, కుమారుడు సత్యం ఆనందం వ్యక్తం చేశారు. బాధితురాలిని భారత్‌కు రప్పించేందుకు 'సాక్షి' కథనం దోహదపడిందని ఆమె కుల సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



కుటుంబసభ్యులతో చెన్నూరి దుర్గ

విద్యుత్ లైన్ నుంచి మంటలు

- రెండిళ్లు దగ్ధం, రూ.8 లక్షల నష్టం
- కాలిపోయిన రూ.5 లక్షల నగదు

పి.గన్నవరం : నరేంద్రపురం శివారు బూరుగుగుంటలో గురువారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. రూ.8 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఐదు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. పక్కా ఇళ్ల నిర్మాణం కోసం అప్పుగా తెచ్చుకున్న రూ.5 లక్షలు కాలిపోవడంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. బూరుగుగుంటలో అర్ధరాత్రి అందరూ ఆదమరిచి నిద్రిస్తున్న సమయంలో ఇంటి ఎదురుగా ఉన్న విద్యుత్ లైను నుంచి మంటలు వ్యాపించడంతో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో పులిదిండి వీరభద్రరావు, కాశి ధనలక్ష్మి ఇళ్లు కాలిపోయాయి. వారితో పాటు ఆ ఇళ్లలో నివసిశిస్తున్న పులిదిండి చంద్రరావు, కాశి తాతాజీ, నేతల రాజేష్ కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారు. చంద్రరావు, చంద్రకుమార్‌లకు పక్కా ఇళ్లు మంజూరు కావడంతో రూ.4 లక్షలు అప్పు చేసి, ఆ సొమ్మును బీరువాలో పెట్టారు. దీంతో పాటు రాజేష్ ఇంటి నిర్మాణం కోసం దాచిన రూ. లక్ష నగదు కూడా కాలిపోయాయి. ధనలక్ష్మికి చెందిన 10 కాసుల బంగారు నగలతో సహా మొత్తం 13 కాసుల నగలు, ఇళ్లలోని ఫర్నిచర్, సామాన్లు, దుస్తులు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం నుంచి 8 మంది పెద్దలు, ఆరుగురు పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు. సర్వం కాలిపోవడంతో బాధిత కుటుంబాలు నిలువనీడ కోల్పోయారు. కొత్తపేట అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, స్థానికులు మంటలను అదుపు చేశారు.



బూరుగుగుంటలో అగ్నికి ఆహుతవుతున్న ఇళ్లు

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

నేటి నుంచి క్వాయర్ బోర్డులో ఎయిర్‌మెన్ ఉచిత శిక్షణ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్) : ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్‌మెన్ ఉద్యోగాలకు శనివారం నుంచి సెప్టెంబరు ఏడో తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు డీఆర్‌డీఏ పీడీ ఎస్.మల్లిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ఎస్‌డీసీ, ఎస్ఈఈడీఏపీ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ధవళేశ్వరం రోడ్డులో ఉన్న క్వాయర్ బోర్డు ఆవరణలో 17 నుంచి 21 ఏళ్ల వయసు ఉన్న పురుషులు (13.01.1998 నుంచి 27.06.2001 మధ్య జన్మించి ఉండాలి), ఇంటర్, 10 ప్లస్–2 తత్సమాన విద్యార్హతతో పాటు ఆంగ్లంలో 50 శాతం మార్కులతో ఇంటర్‌లో 50 శాతం సాధించి ఉండాలన్నారు. ఎత్తు 155 సెంమీ, ఎత్తుకు తగ్గట్టుగా ఛాతీ ఉండి, ఊపిరి పీల్చినప్పుడు ఐదు సెంటీమీటర్ల సడలింపు ఉండాలన్నారు. ఈ అర్హతలు ఉన్న వారికి శనివారం నుంచి క్వాయర్‌బోర్డులో ఉచిత (నాన్ రెసిడెన్షియల్) శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజన కల్పిస్తామన్నారు. శిక్షణలో మెటీరియల్ కూడా ఇస్తారన్నారు. వివరాలకు 0884–2378490, 97047 49704 ఫోన్ నంబరులలో సంప్రదించాలన్నారు.

రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాల కాకినాడలో...

కాకినాడ రూరల్ : విజయవాడలో సెప్టెంబర్‌లో జరిగే ఎయిర్‌ఫోర్స్ ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులకు కాకినాడలోని రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.కోటిబాబు తెలిపారు.

చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుడుగా గాంధీబాబు



వీఆర్ పురం (రంపచోడవరం) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఏపీఎస్సీపీసీఆర్) కమిషన్ సభ్యుడిగా మండలానికి చెందిన ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఉండవల్లి గాంధీబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. చైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులు ఉన్న రాష్ట్ర కమిషన్‌లో సభ్యుడుగా కూడా ప్రభుత్వం తనకు స్థానం కల్పించారని గాంధీబాబు తెలిపారు. బాలల అభ్యున్నతికి చేస్తున్న కృషిగాను ప్రభుత్వం గుర్తించి తనకు ఈ బాధ్యతను అప్పగించిందన్నారు. గాంధీబాబును స్థానిక ప్రముఖులు అభినందించారు.

ఏఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



రావులపాలెం (కొత్తపేట) : జిల్లా వ్యవసాయశాఖ విస్తరణ అధికారుల (ఈఏఓ) సంఘం అధ్యక్షుడిగా రావులపాలెం ఏఈఓ పితాని వెంకట శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు శ్రీనివాస్ తెలిపారు.

ప్రణాళిక, క్రమశిక్షణతోనే సివిల్స్, గ్రూప్ పరీక్షల్లో విజేతలు

అమలాపురం రూరల్ (అమలాపురం) : ప్రణాళిక, క్రమశిక్షణతోను సివిల్స్, గ్రూప్ పరీక్షల్లో విజయం సాధించవచ్చని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి అన్నారు. స్థానిక వేంకటేశ్వర కళాశాలలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులకు సివిల్స్, గ్రూప్ పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రణాళిక, క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయపాలన, విషయ పరిజ్ఞానం ఇలా పలు కోణాల్లో విద్యార్థులు శ్రమించాలన్నారు. ప్రిన్సిపాల్ కేవీఎస్‌వీఎన్ మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీఆర్ఎన్ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఏఓ కరాటం ప్రవీణ్, సీనియర్ అధ్యాపకులు వై.వరప్రసాద్, సీహెచ్ షద్రక్ పాల్గొన్నారు.

21 నుంచి 'విందాం నేర్చుకుందాం'

భానుగుడి (కాకినాడ) : జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఈ నెల 21 నుంచి 'విందాం నేర్చుకుందాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎస్ఎస్ఏ పీఓ ఎం.చామంతి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ఓ ప్రకటనలో తెలిపారు. 53 రోజుల పాటు ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. సోమవారం నుంచి శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు వరకు ప్రతి రోజూ తప్పక ఈ పాఠాలు వినాలన్నారు. పాఠశాలల్లో రేడియోలు బాగు చేసుకునేందుకు, రేడియోలు లేకుంటే రేడియోలను పాఠశాల గ్రాంటు నుంచి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

'ట్రూజెట్' సర్వీసు రద్దు

మధురపూడి (రాజానగరం) : హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు రావల్సిన ట్రూజెట్ విమాన సర్వీసు రద్దైంది. నిర్వహణ సక్రమంగా లేనందున 73 రోజులుగా రావడం లేదు. ఈ సంస్థ యాజమాన్యం సర్వీసును హైదరాబాద్ నుంచి మరో ప్రాంతానికి నిర్వహించడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడింది. ఇక్కడి నుంచి చెన్నై వెళ్లాల్సిన ప్రయాణికులు గన్నవరం నుంచి వెళ్లాల్సి వస్తుంది.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	7,800 – 8,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	6,500
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	6000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,000 – 7,300
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	7,500 – 8,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,100
ఒక కిలో	170

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:


ఉచిత గదులు –ఖాళీ లేవు, రూ.50 గదులు –ఖాళీ లేవు, రూ.100 గదులు – ఖాళీ లేవు, రూ.500 గదులు –ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు, వసంతోత్సవం – ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ

అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి శనివారం విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 30, ఇతర సత్రాలలో 50 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని శుక్రవారం 35 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 2,832 జరిగాయి. 20 మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం టికెట్లు కొనుగోలు చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.2 లక్షల 61 వేలు విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నంబర్ : 08868–239999
రిసెప్షన్ ఫోన్ నెంబర్ : 08868–238163

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	570		43–47 ॥	280
25 ॥	470		50 ॥	260
30 ॥	380		51–60 ॥	240
32 ॥	460		63–70 ॥	230
40 ॥	320		73–80 ॥	220
42 ॥	390		83–90 ॥	200

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.4°/ కనిష్టం : 24.7°

నేడు : ఆకాశం మేఘావృతమై ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చు. రోజంతా సౌకర్యవంతంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 25 డి.

రేపు : ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడవచ్చు.ఉదయం వేడిగా ఉంటుంది. గాలులు వీయవచ్చు.
గరిష్టం : 31 డి. కనిష్టం : 26 డి.

సోమవారం : ఆకాశం మేఘావృతమవుతుంది. ఒకటిరెండు జల్లులు పడవచ్చు. చిరుగాలులు వీయవచ్చు.
గరిష్టం : 32 డి. కనిష్టం : 26 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.


విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలు దేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



అగ్నిప్రమాదమా.. రికార్డుల దహనమా!

ఘటనపై అనుమానాలు



అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఫైళ్లు

తాడితోట : రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజంగా జరిగిందా లేక రికార్డులను దహనం చేసేందుకు ఎవరైనా యత్నించారా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫైల్స్ కాలిపోయాయని వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు అనుకుంటున్న సమయంలో వారి మీద ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఫైర్ అయి ఫైళ్లు కాలలేదని నిర్ధారించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులే రోజువారీ ఫైళ్లు కాలిపోయాయని నిర్ధారించగా.. ఎమ్మెల్సీ మాత్రం దానికి ఒప్పుకునేందుకు కూడా ఇష్టపడకపోవడంపై ప్రజలు విస్మయానికి గురవుతున్నారు.

టేకు కలప కోసమా!

150 ఏళ్ల క్రితం బ్రిటీష్ కాలంలో నిర్మించిన మున్సిపల్ కార్పొరేషన్ భవనానికి పూర్తిగా టేకు కలప వినియోగించారు. గతంలో దానవాయిపేట మున్సిపల్ కమిషనర్ బంగ్లా పక్కనే ఉన్న మున్సిపల్ భవనంలో కలపను రాత్రికి రాత్రే తరలించారు. ఈ నేపథ్యంలో పాత భవనం కూల్చితే దానిలో వచ్చే కలప కోసం ఇతర వస్తువుల కోసం ఈ ప్రమాదం సంభవించేలా చేశారా అనేది తేలాలి. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమోరాలను సమగ్రంగా పరిశీలించి అగ్నిప్రమాదానికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏళ్ల తరబడి ఒకే విభాగంలో..

కార్పొరేషన్‌లో ఏళ్ల తరబడి ఉద్యోగులు ఒకే విభాగంలో కొనసాగుతున్నారు. సాధారణంగా మున్సిపల్ ఉద్యోగులకు బదిలీలు లేకపోవడంతో వీరు 20 ఏళ్ల నుంచి 30 ఏళ్లకు పైగా ఇక్కడే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీనితో పాటు కొత్త కార్పొరేషన్ భవనం నిర్మాణం పూర్తి అయింది. ముందుగా నిర్మాణానికి రూ. 6 కోట్లు అంచనా వేయగా.. ప్రస్తుతం దాని వ్యయం పెంచేశారు. దీనితో పాటు పరిపాలనా విభాగంలో జరిగిన అవకతవకలు బయటపడతాయనే ఉద్దేశంతో ఎవరైనా అగ్నిప్రమాదాన్ని సృష్టించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో రాజమహేంద్రవరానికి చెందిన చిరంజీవి యువత నగర అధ్యక్షుడు కొత్తపేట రాజా వైఎస్సార్ సీపీలో చేరారు. కర్నూలు జిల్లా నంద్యాలలో ఆయన జగన్‌ను కలిశారు. - రాజమహేంద్రవరం సిటీ

వినాయక చవితికి రాటముహూర్తం



రాటముహూర్తంలో పాల్గొన్న ప్రముఖులు

రాజమహేంద్రవరం కల్చరల్ : 23వ డివిజన్ వాటర్ వర్క్సువీధిలోని సిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలు, ఆలయం 38వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాటముహూర్తం చేశారు. చందాసత్రం మాజీ చైర్మన్ వాకచర్ల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సరిదే ఉమా అయ్యప్ప, కె.చిన్ని, కె.సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

రాజమహేంద్రవరం కల్చరల్/కంబాలచెరువు : బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాత మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు టై, గుర్తింపు కార్డులు, బెల్టులను పంపిణీ చేశారు. సమాఖ్య ఉపాధ్యక్షుడు విప్పర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 47వ డివిజన్ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి, బ్రాహ్మణ కార్పొరేషన్ సిటీ కో ఆర్డినేటర్ మాదిరాజు శ్రీనివాస్, సమాఖ్య నాయకులు భువనగిరి వెంకట రమణ, విప్పర్తి వెంకట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో

కంబాలచెరువు: చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఓల్డ్‌టౌన్ నగర పాలకసంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు దొండపాటి శంకరరావు, కార్పొరేటర్ మాటూరి రంగారావు, అశోక్ కుమార్ జైన్, బాలనాగు బలేష్ గుప్తా, ఇయ్యపు మురళీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో గర్భిణి బంధువుల ఆందోళన



డాక్టర్ రమేష్ కిషోర్ కు ఫిర్యాదు చేస్తున్న గర్భిణి బంధువులు

తాడితోట : డెలివరీ సమయం దగ్గరపడిన గర్భిణిని వేరే హాస్పటల్‌కు రిఫర్ చేయడంతో ఆమె బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. కోటికేశవరం గ్రామానికి చెందిన జుత్తుగ విజయదుర్గను ప్రసవం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్ విష్ణువర్ధిని సూచనల మేరకు గురువారం ప్రభుత్వ హాస్పటల్‌లో చేరారు. శుక్రవారం డెలివరీ చేసేందుకు రక్తం కావాలని డాక్టర్ సూచించారు. అందుకు గర్భిణి బంధువులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. తీరా డెలివరీ సమయం దగ్గరపడేసరికి.. ఇక్కడ సరైన వసతులు లేవు, కాకినాడ హాస్పటల్‌కు తీసుకువెళ్లాలని డాక్టర్ సూచించారు. దీంతో గర్భిణి బంధువులు అవాక్కయ్యారు. డెలివరీ దగ్గర పడిన తర్వాత ఈ విధంగా చేయడమేమిటని ప్రశ్నించారు. డాక్టర్ విష్ణువర్ధిని ఇక్కడ డెలివరీ చేసేది లేదని తేల్చి చెప్పారు. గర్భిణి బంధువులు హాస్పటల్ సూపరింటెండెంట్ రమేష్ కిషోర్‌ను ఆశ్రయించారు. వెంటనే ఆయన సూచన మేరకు గర్భిణికి ప్రసవం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయన మాట్లాడుతూ మాతా మరణాలు సంభవించడంతో ఇక్కడ డెలివరీ చేసేందుకు భయపడుతున్నారని, కాకినాడలో అన్ని రకాల సౌకర్యాలు ఉండడంతో అక్కడకు రిఫర్ చేసి ఉంటారన్నారు.

బోధి స్కూలులో 'కరీ కమాయి'



కరీ కమాయిలో సంపాదించిన సొమ్ముతో విద్యార్థులు

కంబాలచెరువు : స్థానిక బోధి స్కూలు ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సాహించే దిశగా వినూత్న రీతిలో 'కరీ కమాయి' అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూలు నిర్వాహకులు మాట్లాడుతూ కరీ కమాయి అంటే నిజాయితీగా పనిచేసి డబ్బులు సంపాదించడమని, దీనిలో భాగంగా విద్యార్థులకు ఐదు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. తద్వారా వచ్చిన రూ.25 వేలను గౌతమీ జీవకారుణ్య సంఘంలోని వృద్ధుల సౌకర్యాలకు అందించామన్నారు. స్వయంకృషి ద్వారా అంటే వాహనాలు కడగడం, మొక్కలు పెంచడం, కూరగాయలు తరగడం వంటి పనులతో సొమ్మును ఎలా సంపాదించవచ్చో విద్యార్థులకు తెలియజేశామన్నారు.

విద్యుత్ సంస్థలోకి విలీనం చేయాలి

దానవాయిపేట : కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలోకి విలీనం చేయాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు.. కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణను కోరారు. ఈ మేరకు సంఘం జిల్లా ఇన్‌చార్జి ఎ.సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముప్పిడి రాములు శుక్రవారం మంత్రికి వినతిపత్రం అందించారు. తెలంగాణ ప్రభుత్వం అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలోకి విలీనం చేసిందని, ఇక్కడ అటువంటి విలీన ప్రక్రియ చేపట్టాలన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

దానవాయిపేట : ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను చంద్రబాబు విస్మరించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్య ప్రకాశరావు అన్నారు. జాంపేటలోని వైఎస్సార్ సీపీ నగర కార్యాలయంలో శుక్రవారం పార్టీ లీగల్ సమావేశం జరిగింది. రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లాస్థాయిలో లీగల్‌సెల్‌ను పటిష్ట పరిచి పార్టీకి వెన్నుదన్నుగా నిలిచేందుకు చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే లీగల్ సెల్‌లో న్యాయవాదుల చేరికలు ఉంటాయని న్యాయవాది ఆరీఫ్ తెలిపారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశంలో న్యాయవాదులు హసీనా బేగం, హసన్, ఎండీ బాషా, పెదిరెడ్డి శంభు ప్రసాద్, స్టాలిన్, నర్సింగ్ శ్రీనివాస్, పాల నాగేశ్వరరావు, కోడి సతీష్ నాయుడు, రంగరావు , కుమార్ స్వామి, లీలా మోహన్ పాల్గొన్నారు.

విద్యుత్‌చౌర్యం చేస్తున్న 52 మందిపై కేసు

దానవాయిపేట : ఏపీఈపీడీసీఎల్ అధికారులు శుక్రవారం జిల్లాలో విస్తృత దాడులు నిర్వహించారు. 168 సర్వీసులను తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం చేస్తున్న 52 మందిపై కేసులు నమోదు చేశారు. రూ.8,37,000 జరిమానా విధించారు. డీపీఈ విభాగానికి చెందిన ఏలూరు, రాజమహేంద్రవరం డీఈ, ఏడీఈ, ఏఈలు ఈ దాడిలో పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు

రాజమహేంద్రవరం కల్చరల్ : శ్రావణ శుక్రవారం సందర్భంగా దేవీచౌక్, కంబాలచెరువు రోడ్డులోని దశావతార రామమందిరం, సాయి బాబా ఆలయం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. వర్షాన్ని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ కమిటీసభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

నేడు కొల్లి దీపిక కూచిపూడి అరంగేట్రం

రాజమహేంద్రవరం కల్చరల్ : ధవళేశ్వరానికి చెందిన రాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థిని కొల్లి దీపిక శనివారం సాయంత్రం 6 గంటలకు ఆనం కళాకేంద్రంలో కూచిపూడి అరంగేట్రం చేస్తారు. హిమాచలప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కథక్ కళాకారుడు శోరాబ్ చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. జట్టుకూలీగా పనిచేస్తున్న కొల్లి అప్పలనాయుడు రెండో కుమార్తె దీపిక ఇప్పటి వరకు సుమారు 60 ప్రదర్శనలు ఇచ్చింది. ధవళేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.

ఎప్పుడు వస్తారో.. వెళ్తామో.!

- బదిలీ అయినా రిలీవ్ కాలేకపోతున్న టీచర్లు
- పాత స్థానాల్లోనే 30 శాతం మంది
- ఉత్తర్వులు కోసం ఎదురుచూపులు



డీఈవో కార్యాలయం

రాయవరం(మండపేట):

ఎట్టకేలకు ఉపాధ్యాయులకు బదిలీలు జరిగాయి. కోరుకున్న చోటకు బదిలీలు జరిగాయని ఉపాధ్యాయులు సంతోషించారు. ఇంకేంటి అంటారా.. ఇక్కడే ఓ కొత్త సమస్య వచ్చి పడింది. బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో పలువురికి రిలీవర్స్ లేక పాత స్థానాల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిలీవర్ ఎప్పుడు వస్తారో.. కోరుకున్న స్థానానికి ఎప్పుడు వెళతారో తెలియక వీరంతా ఆందోళన చెందుతున్నారు. బదిలీలు జరిగిన ప్రతీ సారి ఇదే తంతు.

వేసవి సెలవుల్లో కాకుండా పాఠశాలలు పునఃప్రారంభమైన తర్వాత విద్యాశాఖ బదిలీల నోటిఫికేషన్ ఇచ్చింది. అనేక సవరణ ఉత్తర్వుల అనంతరం ఎట్టకేలకు జిల్లాలో గత నెల 22న బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో 10,658 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 7,028 మందికి కోరుకున్న చోటుకు బదిలీలు జరిగాయి.

రిలీవర్స్ లేక..

బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో పలువురికి రిలీవర్స్ లేక పాత స్థానాల్లో కొనసాగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పాఠశాలకు మంజూరైన ఉపాధ్యాయుల్లో 50 శాతం మంది ఉండే విధంగా చూసుకుని, బదిలీ అయిన వారిలో మిగిలిన వారిని రిలీవ్ చేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఉదాహరణకు నలుగురు ఉపాధ్యాయులున్న పాఠశాలలో ముగ్గురికి బదిలీ అయితే.. వారిలో సీనియారిటీ ప్రకారం ఇరువురిని మాత్రమే రిలీవ్ చేయాల్సి ఉంది.

ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడికి రిలీవర్ రాకపోతే అతను అదే పాఠశాలలోనే పనిచేయాల్సి ఉంది. ఈ విధంగా చూస్తే జిల్లాలో బదిలీ అయిన వారిలో 30 శాతం మంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు.

డీఈవో పూల్‌లో ఉన్న వారు వస్తేనే..

2014 డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయుల్లో 246 మందిని డీఈవో పూల్‌లో ఉంచారు. డీఈవో పూల్ ఉన్న వారిని ఏజెన్సీలో అవసరమైన స్థానాల్లో సర్దుబాటు చేశారు. డీఈవో పూల్‌లో ఉన్న వారు కూడా బదిలీల్లో కావాల్సిన స్థానాలను కోరుకున్నారు. వీరిని ఆయా పాఠశాలల నుంచి తక్షణం విడుదల చేస్తే రిలీవర్స్ సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేస్తున్నారు. అయితే విద్యాశాఖ కమిషనర్ దీనిపై నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుంది.

రిలీవర్ రాని కారణంగా..

రిలీవర్ రాని కారణంగా కోరుకున్న స్థానానికి బదిలీ అయినా రిలీవ్ కాలేకపోయాను. విద్యాశాఖ ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నాను. బదిలీ అయినా ఫలితం లేకుండా పోయింది.

– ఎన్ఎస్ఎస్‌వీ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుడు, ఎంపీపీపీస్కూల్, పసలపూడి శివారు సర్వారాయతోట, రాయవరం మండలం.

సర్దుబాటు చేస్తాం

ఈ నెల 20వ తేదీ తర్వాత ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే కార్యక్రమం చేపడతాం. ఈ ప్రక్రియ తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

– ఎస్.అబ్రహం, ఇన్‌చార్జి డీఈవో, కాకినాడ.

ధర్మ పరిరక్షణే ధ్యేయం

- విజయదుర్గా పీఠాధిపతి గాడ్
- ముగిసిన 45వ పీఠం వార్షికోత్సవాలు


పీఠాధిపతి గాడ్‌ను సత్కరిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు

వెదురుపాక(రాయవరం): ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పాటుపడాలని వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం(గాడ్) భక్తులకు పిలుపునిచ్చారు. పీఠంలో నిర్వహిస్తున్న 45వ వార్షికోత్సవాల సందర్భంగా గాడ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందన్న ఆర్యోక్తి అనాదిగా వాస్తవ రూపం దాలుస్తుందన్నారు.

ఘనంగా నవావరణ హోమం

పీఠం వార్షికోత్సవ ముగింపులో భాగంగా నవగ్రహ సమేత నవావరణ హోమాన్ని నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి, నెల్లూరు జిల్లా కో ఆర్డినేటర్ కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో హోమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పీఠం కార్యనిర్వాహకుడు వి.వి.బాపిరాజు మాట్లాడుతూ సునీల్ ఆధ్వర్యంలో చేపట్టిన 155వ హోమాన్ని పీఠంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

తిరుమల తిరుపతి దేవస్థానం పీఠానికి అందజేసిన శ్రీదేవి, భూదేవి సమేత విజయ వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు తిరుమంజనసేవ నిర్వహించారు. పీఠం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవ విగ్రహాలకు పీఠాధిపతి గాడ్ సమక్షంలో శ్రీనివాసమంగాపురం ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ ఆధ్వర్యంలో వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకించారు. రాత్రి తిరుమలకు చెందిన పండితులచే శ్రీవారి దివ్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. పూజల్లో హిందూ ధర్మ పరిరక్షణ సమితి రీజనల్ కో–ఆర్డినేటర్ కందర్ప హనుమాన్, పారిశ్రామికవేత్త ద్రోణంరాజు లక్ష్మీనారాయణ, ఎన్ఆర్ఐలు గంటి సుబ్బారావు, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు. పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) భక్తులకు అన్నదానం చేశారు.

నాలుగు రైల్వేస్టేషన్ల అభివృద్ధి

- సామర్లకోట స్టేషన్‌లో రెండో వంతెన
- అనుమతి లేని ఆహార విక్రేతలపై చర్యలు
- డీఆర్ఎం ధనుంజయులు


సామర్లకోట రైల్వే బుకింగ్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం, చిత్రంలో డీసీఎం

సామర్లకోట: జిల్లాలోని సామర్లకోట, రాజమహేంద్రవరం, కాకినాడ టౌన్, తుని రైల్వేస్టేషన్లను ఏ కేటగిరి స్టేషన్‌గా గుర్తించినట్టు డివిజనల్ రైల్వే మేనేజరు వై.ధనుంజయులు తెలిపారు. సామర్లకోట రైల్వేస్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సామర్లకోట స్టేషన్ నుంచి ప్రయాణికులు రాకపోకలు బాగా పెరిగాయన్నారు. స్టేషన్‌లో చాలా సమస్యలు గుర్తించామని, స్వల్ప, దీర్ఘకాలిక నిధులతో ఈ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ప్లాట్‌ఫారంపై రెండో వంతెన అవసరమని, కుర్చీల సంఖ్య కూడా పెంచుతామని చెప్పారు. షెడ్లు కూడా నాసిరకంగా ఉన్నాయన్నారు. సిబ్బంది క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మతులు చేస్తామన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో 20 అడుగుల మేర స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఏ గ్రేడ్ స్టేషన్లను దశల వారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్టేషన్ల అభివృద్ధికి భూములు అవసరమని, ఈ విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు. దివ్యాంగులు బుకింగ్ కౌంటర్ వద్దకు వెళ్లే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

అనుమతి లేకుండా విక్రయాలు వద్దు

రైల్వే స్టేషన్‌లో అనుమతి లేకుండా ఆహార పదార్థాలు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని డీఆర్ఎం హెచ్చరించారు. అనుమతి లేకుండా చాలా మంది బోగీల్లో ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్టు గుర్తించామన్నారు. అనుమతి లేని వెండర్లను ప్రోత్సహించే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ డీసీఎంలు షిపాల్ కుమార్, రామారావు, సీనియర్ డీవోఎం చైతన్య, స్టేషన్ మేనేజర్ వీఆర్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకరంగంతో ఆర్థిక వ్యవస్థ పటిష్టం

నన్నయ వీసీ ఆచార్య ముత్యాలునాయుడు


పర్యాటక దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ముత్యాలునాయుడు, తదితరులు

రాజరాజనరేంద్రనగర్(రాజానగరం): పర్యాటక రంగం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు అన్నారు. సెప్టెంబరు 27 ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలో నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఏపీ టూరిజం అథారిటీ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించనున్న 'ప్రపంచ పర్యాటక దినోత్సవం–2017'విజయవంతం చేయడంలో అంతా భాగస్వాములు కావాలన్నారు. పర్యాటక రంగం ద్వారా ఎంతో మంది ఉపాధి పొందుతున్నారన్నారు. రీజనల్ కో–ఆర్డినేటర్ ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ పర్యాటక దినోత్సవం సందర్భంగా పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్, టూరిజం ఫొటోగ్రఫీ తదితర రంగాల్లో కళాశాల, రెవెన్యూ డివిజన్, జిల్లా, రీజనల్, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 97013 43045, 97013 43046 నంబర్లను సంప్రదించాలని, www.sihmtpt.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ట్రిపుల్ ఐటీ స్థలం పరిశీలన


దానవాయిపేటలో ట్రిపుల్ ఐటీకి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన అధికారుల బృందం

తొండంగి(తుని):

దానవాయిపేటలో ట్రిపుల్ ఐటీకి కేటాయించిన స్థలాన్ని సాంకేతిక విద్యాశాఖకు చెందిన ముగ్గురు అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. బృంద సభ్యులైన సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఎస్.పి.శ్రీకాంత్, డెప్యూటీ డైరెక్టర్ కేశవరావు, ఆర్జేడీ సత్యనారాయణమూర్తితో పాటు తహసీల్దార్ టి.వి.సూర్యనారాయణ, ఇతర రెవెన్యూ అధికారులు దానవాయిపేట వెళ్లారు. గతంలో జి.ముసలయ్యపేట, దానవాయిపేట పంచాయతీలకు చెందిన తీరప్రాంతంలో వందెకరాల భూమిని ట్రిపుల్ ఐటీకి ప్రభుత్వం కేటాయించింది. అప్పటి కలెక్టర్ నీతూకుమారితోపాటు కేంద్ర మానవ వనరులశాఖ బృందం సభ్యులు ఈ స్థలాన్ని పలు విడతలుగా పరిశీలించారు. తర్వాత మరుగునపడిన ట్రిపుల్ ఐటీ విషయం ఈ బృందం పర్యటనతో మళ్లీ తెరపైకి వచ్చింది. అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించి ఇసుకనేలలో భవన నిర్మాణాలకు ఎంత వరకు అనుకూలం, ఈ ప్రాంతంలో ట్రిపుల్ ఐటీకి సంబంధించి కలిసి వచ్చే పరిస్థితులు, అడ్డంకులు తదితర అంశాలపై చర్చించారు. భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను పరిశీలించి, స్థానిక అధికారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. సమగ్రమైన నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపనున్నట్టు బృందసభ్యులు తెలిపారు.

ట్రిపుల్ ఐటీని ఇక్కడ ఏర్పాటుకు ప్రకటన రావడంతో.. అప్పట్లో ఈ ప్రాంతంలో భూముల ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. అనంతరం ట్రిపుల్ ఐటీ వ్యవహారం.. ప్రభుత్వాల మార్పు, రాజకీయ పరిణామాలతో అటకెక్కింది. ఈ 100 ఎకరాల భూమికి సమీపంలో ప్రభుత్వం దివీస్ లేబొరేటరీస్‌కు కూడా భూములు కేటాయించింది. మళ్లీ ఈ అంశం తెరపైకి రావడంతో కోస్టల్ కారిడార్, పారిశ్రామికాభివృద్ధి ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి ప్రయోజనకరమా, ప్రతిబంధకమా అనేది తేలాల్సి ఉంది.

రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో

అగ్నిప్రమాదం

- కీలకమైన ఫైళ్లు దగ్ధం
- ప్రమాదంపై పలు అనుమానాలు
- హార్డ్‌డిస్క్‌ల్లో రికార్డులు భద్రంగా ఉన్నాయి: మేయర్, కమిషనర్
- ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలి: ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి



కాలిబూడిదైన ఫైళ్లు,కుర్చీలు, బీరువాలు





ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న షర్మిలారెడ్డి

తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) :

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4.15 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటలను గమనించిన నైట్ వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డులు మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేసి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆదుపు చేశారు. అప్పటికే పరిపాలన విభాగంలో మంటలు వ్యాపించి కంప్యూటర్లు, ర్యాక్‌లు, బీరువాల్లోని ఫైళ్లు, టేబుళ్లు కాలిపోయాయి. మిగిలిన ఫైళ్లను అధికారుల సూచనల మేరకు కౌన్సిల్ హాల్‌కు తరలించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి సి.ఉదయ్‌కుమార్, రాజమహేంద్రవరం అగ్నిమాపక శాఖాధికారి పార్థసారధి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు

మున్సిపల్ కార్పొరేషన్ కొత్త భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండడం.. పాత భవనాన్ని తొలగించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హార్డ్ డిస్క్‌ల్లో రికార్డులు పదిలంగా ఉన్నాయని మేయర్, కమిషనర్ చెబుతున్నప్పటికి కీలకమైన రికార్డులు మాయం చేసేందుకు అధికారులు అగ్నిప్రమాదం సంఘటన సృష్టించారని పలువురు అంటున్నారు. అడ్మినిస్టేషన్ బ్లాక్ కావడంతో కీలక ఫైళ్లు అన్ని ఇక్కడ నుంచే నిర్వహిస్తారు. దీర్ఘకాలంగా ఉన్న ఫైళ్లు హార్డ్ డిస్క్‌ల్లో భద్రపరిచినా రోజూ నిర్వహించే ముఖ్యమైన ఫైళ్లు గల్లంతయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

అన్ని ఫైళ్లు భద్రం: మేయర్

ఈపాస్ విధానం వల్ల అన్నిఫైళ్లు ఆన్‌లైన్, హార్డ్‌డిస్క్‌ల్లో భద్రంగా ఉన్నాయని మేయర్ పంతం రజనీ శేషసాయి, కమిషనర్ వి.విజయరామరాజు తెలిపారు. కంప్యూటర్లు కాలిపోయినా హార్డ్‌డిస్కులు భద్రంగానే ఉన్నాయని.. వాటిని పరిశీలించామని రికార్డులన్నీ ఉన్నట్లు విలేకరులకు తెలిపారు. ఇక్కడ రికార్డులు లేకపోయినా రీజనల్ డైరెక్టర్ కార్యాలయంలోను, ట్రెజరీలో 101 అకౌంట్ల ద్వారా ఉద్యోగుల చెల్లించే రికార్డులు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదంలో రూ.5 నుంచి రూ.8 లక్షలు వరకూ ఆస్తినష్టం సంభవించిందని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది సకాలంలో స్పందించారని అభినందించారు.

ప్రమాదంపై పలు అనుమానాలు

అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయని, వెంటనే విచారణ చేపట్టాలని వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. విప్ ఈతకోటి బాపన సుధారాణి, కార్పొరేటర్లు మజ్జి నూకరత్నం, మజ్జి అప్పారావుతో కలిసి ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ కార్యాలయంలో బయట ఉన్న సీసీ పుటేజ్‌లను పరిశీలించి అగ్నిప్రమాదం ఎలా జరిగిందనే దానిపై వెల్లడించాలన్నారు. కళ్ల ముందు ఫైళ్లు అన్ని కాలిపోతే అధికార పార్టీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దీనిని కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

నీతి, నిజాయితీలే పోలీస్‌కు ఆభరణం

ఎస్పీ విశాల్‌గున్నీ



సభలో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్‌గున్నీ

కాకినాడ రూరల్ : పోలీసులకు నీతి, నిజాయితీ ఆభరణాలు వంటివని, ఆ గౌరవాన్ని కాపాడేందుకు ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఎస్పీ విశాల్‌గున్నీ ఉద్బోధించారు. శుక్రవారం ఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్ కల్యాణమండపంలో శిక్షణ కోసం వచ్చిన 268 మంది సివిల్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తొమ్మిది నెలల శిక్షణను పూర్తిచేసుకొని నీతి, నిజాయితీగా, నిష్పక్షపాతంగా దేశానికి, రాష్ట్రానికి సేవలు అందించాలన్నారు. పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం చాలా ముఖ్యమని, దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ట్రెనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, థర్డ్ బెటాలియన్ కమాండెంట్ జంగారెడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన 268 మందిలో 80 శాతం మంది పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంటెక్ చదివినవారు ఉన్నారన్నారు. అనంతరం బెటాలియన్ ట్రెనింగ్ సెంటర్ ఆవరణను, క్లాస్ రూమ్స్, మెస్‌లను ఎస్పీ విశాల్‌గున్నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఎమ్ నాగేంద్రరావు, అసిస్టెంట్ కమాండెంట్ పి.లోక్‌నాథ్‌బాబు, ఆర్‌ఐ ట్రైనింగ్ శేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఓటుతో కాపుల సత్తా చాటండి

కాపు నాయకులు పిలుపు



మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ

కిర్లంపూడి : నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీకి వ్యతిరేకంగా ఓటేసి కాపుల సత్తా చాటాలని పలువురు కాపు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కూడా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడంతో ఆయన ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటి గేటు వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో తరలివచ్చిన కాపు నాయకులు మాట్లాడుతూ కాపుజాతిని చైతన్యం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసమే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో కాపుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేయడం కోసం నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు సిద్ధమైతే పోలీసులతో అడ్డుకోవడమే కాకుండా కాపు మహిళలు, యువకులు, నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా లెక్కచేయకుండా భావితరాల కోసం ముద్రగడ చేస్తున్న పోరాటంలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వాసిరెడ్డి యేసుదాసు, ఆకుల రామకృష్ణ, గౌతు స్వామి, జి.వి.రమణ, తుమ్మలపల్లి రమేష్, గోపు అచ్యుతరామయ్య, నరిసే శివాజీ, గణేశుల రాంబాబు, మలకల చంటిబాబు, సూర్యభాగ్యలక్ష్మి, కనిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబీ, సర్పంచ్ నాగబాబు, గౌతు సుబ్రహ్మణ్యం, కాపు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

- ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివ రామసుబ్రహ్మణ్యం
- జగన్‌ను కలిసేందుకు తన అనుచరులతో నంద్యాలకు పయనం



తన అనుచరులతో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివ రామసుబ్రహ్మణ్యం

దానవాయిపేట(రాజమహేంద్రవరం): రాష్ట్రంలో టీడీపీ చేసిన అభివృద్ధి శూన్యమని, చంద్రబాబు పాలన పై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివ రామసుబ్రహ్మణ్యం అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు రాజమహేంద్రవరంలోని ఆయన నివాసం నుంచి సుమారు 50 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట కార్పొరేటర్ నందూరి రమణ, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ, మోహమ్మటం సత్యనారాయణ, జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు సోర్నపూడి హరిగోపాల్, నగర అధ్యక్షుడు ఎమ్.టైసన్, కాంగ్రెస్ నాయకులు కొల్లిమళ్ల రఘు, అడపారాజు పెద్ద ఎత్తున అభిమానులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శివరామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శనివారం కలవనున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో త్వరలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, జగన్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఆయన్ని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు కలిసి అభినందనలు తెలిపారు.

ఆ మంత్రిని తొలగించాల్సిందే..

- దళిత సంఘాలు, వామపక్షాల డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన



నిరసన తెలుపుతున్న దళిత సంఘాలు, వామపక్షాల నాయకులు

కాకినాడ సిటీ : దళితుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి తొలగించాలని దళిత సంఘాలు, వామపక్షాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో గోసంరక్షణ పేరుతో దళితులపై దాడులు జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దళితులపై ప్రేమను తెలియజేస్తోందన్నారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని చెబుతున్న పాలకులు మరో పక్క దళితులపై దాడులు, అనుచిత వ్యాఖ్యలు, అవమానాలు జరుగుతుంటే చోద్యం చూస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మంత్రి అనుచిత వ్యాఖ్యలను పలువురు దళిత నేతలు ఖండిస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయితాబత్తుల రామేశ్వరరావు, యునైటెడ్ ఎస్సీ, ఎస్టీ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గుడాల కృష్ణ, టి.నూకరాజు, సీపీఐఎంల్ న్యూడెమాక్రసీ నాయకుడు జె.వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకుడు తోకల ప్రసాద్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


1,238 మద్యం కేసులు ధ్వంసం

సామర్లకోట : సామర్లకోటలోని ఓ లిక్కర్ డిపోలో నిల్వ ఉంచిన 1,238 మద్యం కేసులను శుక్రవారం ధ్వంసం చేశారు. ఈ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందనే రిపోర్టు రావడంతో ధ్వంసం చేశామని కాకినాడ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్‌వైజర్ కె.నాగప్రభుకుమార్, ఐఎంఎఫ్‌ఎల్ డిపో మేనేజరు పి.దశమంతరావు తెలిపారు. 2016లో కృష్ణా జిల్లా కంచర్ల ప్రాంతంలో మద్యం లోడ్‌తో వస్తున్న లారీ రోడ్డు ప్రమాదానికి గురవడంతో మంటలు వ్యాపించాయి. ఇంపీరియల్ బ్లూకు చెందిన 1,238 మద్యం కేసులకు విపరీతంగా పొగపట్టింది. అధికారులు ఈ కేసులను సామర్లకోటలోని ఇండియన్ మేడ్ లిక్కర్ డిపోకి తరలించారు. శ్యాంపిళ్లను పరిశీలించిన తరువాత ఈ మద్యం తాగితే ప్రజలకు హాని కలిగే అవకాశం ఉందని నిర్ధారణకు వచ్చారు. సదరు కంపెనీకి విషయం తెలియజేయగా మద్యం సీసాలను ధ్వంసం చేయడానికి అంగీకరించారు. ఈ మేరకు శుక్రవారం మద్యం సీసాలను ధ్వంసం చేశారు.

Smile Please

మనసును మీటే ఛాయాచిత్రం

వేయి పదాలతో చెప్పలేని భావాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు అంటారు. అందులోనూ తలపులను మది తలుపులు మూసేసి మరీ ప్రక్షిప్తం చేసే ఛాయాచిత్రంలో బోలెడన్ని భావాలు. ఎన్నో జ్ఞాపకాలు. మాన్యుల నుంచి సామాన్యుల వరకు..పండితుల నుంచి పామరుల వరకు అందరికీ అర్ధమయ్యే భాష..మధురమైన జ్ఞాపకం ఫొటో. క్లిక్..క్లిక్..క్లిక్..మనిపించే గమ్మత్తయిన చప్పుడుతో క్షణాల్లో సుందర దృశ్యంలా ఆవిష్కృతమవుతుంది.



నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

మదిలో ప్రక్షిప్తం

రాయవరం(మండపేట):

తీరిక వేళల్లో చిన్ననాటి ఫొటోల ఆల్బమ్ చూసుకుంటూ..నాటి జ్ఞాపకాల పేజీలను ఒక్కొక్కటిగా తిరగేస్తుంటే మెల్లగా పసితనం లోకి జారిపోతాం. పొడవాటి చొక్కాలు..లూజు నిక్కర్లు..బుట్టబొమ్మల్లాంటి గౌన్లు..పొడవాటి పావడాలు..పిలక జడలు..ఇలా మనని మనం చూసుకుంటూ..మురిసిపోతుంటే అదో అందమైన అనుభూతి. కెమెరా పితామహుడు డాగురేకు పేటెంట్ లభించిన రోజును ఏటా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

విలక్షణమైన కెమెరాలు...

ప్రజల సమస్యలను పత్రికల ద్వారా అధికారులు, పాలకుల దృష్టికి తేవడంలో ఫొటోకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ల రాకతో కెమెరాల ప్రాభవం కాస్త తగ్గినా విలక్షణమైన ఫొటోలకు మాత్రం స్టూడియోలు, కెమెరాలను ఆశ్రయించక తప్పదు. రోలికార్డ్, రైస్ ల్యాండర్, రోలీ ఫ్లెక్స్, నికాన్, కేనన్ వంటి ఎన్నో కంపెనీల కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. రూ.వేల నుంచి రూ.లక్షల విలువ చేసే కెమెరాలు లభ్యమవుతున్నాయి.



ఫొటోగ్రఫీ చేస్తున్న బా



లేటెస్ట్ టెక్నాలజీతో వచ్చిన డ్రోన్ కెమెరా


బ్లాక్ అండ్ వైట్ నుంచి డ్రోన్‌ల వరకూ..

ఫొటోగ్రఫీ పదం గ్రాఫోన్ అనే పదం నుంచి పుట్టింది. గ్రాఫోన్ అంటే రాయడం, చిత్రించడం అని అర్ధం. మొదటిసారిగా 1826లో ఫ్రెంచి శాస్త్రవేత్త జోసఫ్ నైసిఫర్ నిప్సీ కనిపెట్టిన మొదటి కెమెరా పరికరంతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ ఇంతింతై వటుడింతై అన్న చందంగా రీలు నుంచి డిజిటల్ పరిజ్ఞానానికి మారింది. లెన్సుల ప్రవేశం తర్వాత ఎంతో దూరంలో ఉన్న దృశ్యాలను కూడా నాణ్యత తగ్గకుండా ఫొటోలు తీసే సౌలభ్యం వచ్చింది. ఇక సెల్‌ఫోన్‌లో బ్యాక్, ఫ్రంట్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాక సెల్ఫీ మార్గం పట్టింది. ఇటీవల కాలంలో నాలుగు వైపులా రెక్కలతో ఆకాశంలో ఎగిరే చిత్రాలు, వీడియో తీసే డ్రోన్ కెమెరాలు రంగం ప్రవేశం చేసి ఫొటోగ్రఫీ తీరునే మార్చేశాయి.



ఏటిగట్టు... మనముద్దరం జట్టు... ఆట పట్టు

ఫీల్డ్ కెమెరా నుంచి ఫ్లాష్ ఇన్ బిల్ట్ వరకు



ప్రత్తిపాడుకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ సలాది కృష్ణ సేకరించిన నాటి ఫీల్డు కెమెరా నుంచి నేటి ఫ్లాష్ ఇన్ బిల్ట్ కెమెరాలు

ప్రత్తిపాడు : ముసుగు వేసి ఫోటో తీసే ఫీల్డు కెమెరాల స్థానే నేడు జేబులో ఇమిడే కె సెల్‌ఫోన్ కెమెరాలు, స్కై కెమెరాలు వంటివి మార్కెట్లో లభ్యమవుతున్నాయి. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జాక్విన్ ముండే డాగ్యురెట్టి అనే శాస్త్రజ్ఞుడు డాగ్యురెట్టి అనే ఫొటోగ్రఫీ ప్రక్రియను కనుగొన్నాడు. ఇంచుమి అదే సమయంలో ఇంగ్లాండ్‌కు చెందిన విలియం హె ఫోర్స్ టల్బట్ మరో ఫొటోగ్రఫీ ప్రక్రియను కన గొన్నాడు. డాగ్యురెట్టి ప్రక్రియలో ఫొటో సిల్వర్ కోటెడ్ పేపర్‌పై అత్యంత క్వాలిటీతో ఒకే ప్రింట్‌గా రాగా, ఫోర్స్ టల్బట్ ప్రక్రియలో గ్లాస్ నెగిటివ్ ఆధా రంగా పేపర్‌పై కావలసినన్ని కాపీలు తీసుకునే అవ కాశాన్ని కల్పిస్తుంది. కాల పరిణామంలో గ్లాస్ నెగిటి వ్స్ ఫిల్మ్‌గా మారాయి. ఇపుడు పనిలేని డిజిటల్ ఫొటో లు ఆవిష్కృతమయ్యాయి.



ఏజెన్సీలో చలి కాగుతున్న కుక్క పిల్లలు




సేదతీరుతున్న కోతులు

ప్రకృతి రమణీయం



కోరుకొండ పొలంలో పక్షుల కిలకిలారావాల దృశ్యాన్ని కెమేరాలో బంధించిన కర్రి వెంకట్.

కోరుకొండ : కోరుకొండలోని తల్లిబిడ్డ ఆసుపత్రి ప్రక్కన ఉన్న కర్రి వెంకి స్టూడియో అధినేత వెంకట్ తీసిన ఫోటో ఇది. మండల ఫోటో గ్రాఫర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడైన కర్రి వెంకట్ తీసే ఫొటోలు ప్రాకృతిక, ఆధ్యాత్మికత భావాలను కన బరుస్తాయి. ఆయన తీసిన చక్కని చిత్రమిది.



కర్రి వెంకట్

మారిన ఫొటోగ్రాఫర్ల జీవన చిత్రం

అంగర(కపిలేశ్వరపురం): డార్క్ రూం నుంచి అధిక ఓల్ట్స్‌లో సైతం ఫోటో తీయగలిగే స్థాయికి ఫొటోగ్రఫీలో సాంకేతికత పెరిగింది. ఈ క్రమంలో ఒకే ప్రదేశానికి కెమేరాలు పరిమితం చేయాల్సిన అవసరం పోయి అర చేత్తో ఎక్కడ నుంచైనా ఫోటో తీసుకునేటంత యంత్ర పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫొటోగ్రఫీపై ఆధారపడే వారి జీవిత విధానంలో కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.

ఆదరణ తగ్గడంతో జెరాక్స్, వీడియో షూటింగ్ వంటి అనుబంధ వ్యాపారాలపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధిక పిక్సల్స్ గల స్మార్ట్‌ఫోన్‌లు విస్తారంగా ఉనికిలోకి వచ్చాక ఎన్ని ఫోటోలైనా తీసుకునే వీలు కలుగుతుంది. అలా ఫోటోలు దిగడం.. వాట్సయాప్, ఫేస్‌బుక్‌లలో అప్‌లోడ్ చేసుకోవడం.. క్షణాల్లో జరిగిపోతుంది.



చిక్కం శ్రీనివాస్ కెమేరాకు చిక్కిన చెక్కదిమ్మపై వాలిన తూనీగ

ముప్పై ఏళ్లుగా ముగ్గురూ.. ఒక్కటై

1986 ఆగస్టు 16న ప్రారంభమైన కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామానికి చెందిన పద్మాలయా ఫోటో స్టూడియో ఫోటో గ్రాఫర్ల జీవన విధానాన్ని స్పష్టం చేస్తుంది. ఈ స్టూడియోను గ్రామానికి చెందిన అన్నదమ్ములు చిక్కం శ్రీనివాస్, నరసింహారావు, కాశీ విశ్వనాథంలు ముప్పైఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలు కంట పడితే తన కెమేరాలో బంధించడం చిక్కం శ్రీనివాస్‌కు అలవాటు. అలా తాను తీసిన ఫోటోలకు 2015 సెప్టెంబరు 13న మండపేటలో జోనల్ స్థాయి ఫోటో టేకింగ్ పోటీల్లో శ్రీనివాస్ తీసిన ఫోటో ప్రథమ బహుమతి లభించింది.

ప్రోత్సాహం కరువైంది



ఫోటోగ్రఫీపై వేలాది మంది జీవిస్తున్నారు. నైపుణ్యం ఉన్నా తగిన ప్రోత్సాహం లేదు. కెమేరా ధరలు రూ.లక్షల్లో పలుకుతున్నాయి. ఫోటోగ్రాఫర్లను వృత్తిదారులుగా గుర్తించి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి.

–చిక్కం శ్రీనివాస్, పద్మాలయ స్టూడియో, అంగర

ప్రభుత్వ

ఫొటోగ్రాఫర్లకు
వృద్ధి చెందడ
ప్రభావం చూ
పనితగ్గింది.

ఫ

రీళ్లు తిరి

ఫొటోగ్రఫీలో
జరిగింది. టె
ఫర్ల జీవితాల
ఫొటోగ్రఫీనే

– చెక్కా



నువ్వా..నేనా అన్నట్లుగా పోరు సలుపుతున్న కోడిపుంజులు



పూలతేనె కోసం సీతకోక చిలుక ఆత్రం





ఏజెన్సీలో ప్రకృతి సోయగం

132 సంవత్సరాల చరిత్ర..

కాకినాడలో చెక్కా బసవరాజు అండ్ సన్స్ 1885లో హ్యాబీగా ఫొటోగ్రఫీని చెక్కా బసవరాజు ప్రారంభించారు. ప్రస్తుతం నాలుగు తరాలుగా ఫొటోగ్రఫీలో చెక్కా బసవరాజు కుటుంబం రాణిస్తుంది. జిల్లాలో 4వేలకు పైగా ఫొటో స్టూడియోలు, సుమారు 20కి పైగా కెమెరా, ఫొటో స్టూడియో దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఆరు వేల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.

సహకారం అవసరం..

కు ప్రభుత్వ సహకారం అవసరం. టెక్నాలజీ అభి
ం మంచిదే కానీ ఫొటోగ్రాఫర్ల జీవితాలపై తీవ్ర
పుతోంది. ఆండ్రాయిడ్ ఫోన్లు రావడంతో మాకు

– చిట్టూరి దుర్గాప్రసాద్,
ఫొటోగ్రాఫర్, వెదురుపాక, రాయవరం మండలం

గినట్టు మారిపోయింది...

ఇటీవల కాలంలో వేగవంతమైన అభివృద్ధి
క్నాలజీ ఎంత వేగవంతంగా మారినా ఫొటోగ్రా
అభివృద్ధి చెందడం లేదు. నాలుగు తరాలుగా
వృత్తి, ప్రవృత్తిగా మార్చుకున్నాం.
రాంబాబు, మండపేట, జిల్లా గౌరవ అధ్యక్షులు,

ఇదేమి విచిత్రమో

- హడావుడి పనులు-నాణ్యతకు తిలోదకాలు
- ఎన్నికల మహిమ

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలొచ్చేశాయి... ఓటర్లకు ఓట్ల గాలం వేయడానికి పాలకులు సిద్ధమైపోయారు. ఇన్నాళ్లూ డ్రైనేజీల్లో పూడిక తీయడానికి, పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి తీరికలేని అధికారులు, కాంట్రాక్టర్లకు ఉన్నట్టుండి చిత్రంగా వీధులపై ప్రేమ పుట్టుకొచ్చింది. ఇదిగో ఇలా హడావిడిగా డ్రైనేజీ పనులు చేపట్టేస్తున్నారు. అయితే హడావిడిలో పడి నాణ్యతకు తిలోదకాలిచ్చేస్తున్నారు. డ్రైనేజీలో నీరు, బురద ఉండగానే డ్రైనేజీ పనులు చేపట్టడాన్ని చూసిన జనం ఇవేం పనులని విస్తుపోతున్నారు. నాణ్యతలేకుండా తూతూమంత్రంగా పనులు చేసి అయ్యిందనిపించ వద్దంటూ వేడుకుంటున్నారు.



ఈ ఎన్నికలు ఈ రోడ్డు విస్తరణకు మోక్షం
మరి ఈ కాల్వకు మోక్షం ఎప్పుడో



రేచర్లపేటలో మరిడమ్మతల్లి వీధిలో ఎప్పుడో చేయాల్సిన రోడ్డు విస్తరణ పనులు కార్పొరేషన్ ఎలక్షన్ ఉండడంతో పూర్తి చేస్తున్న దృశ్యం. (పై చిత్రం)
ఇంటి ముందు బురద, దోమలు, దుర్వాసనతో నిండి ఉన్న కాల్వలతో మరిడమ్మతల్లి వీధి పరిస్థితి. (దిగువ చిత్రం)



జె.రామారావుపేట మార్కెట్‌వీధిలో డ్రైనేజీ వేయడానికి మొత్తం రహదారినే ఇలా బంద్ చేశారు



జె.రామారావుపేట మార్కెట్‌వీధిలో యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పనులు చేపడుతున్న దృశ్యం



ఎన్నికలు ఉండడంతో పొక్లెయిన్‌తో రోడ్డు విస్తరణ పనులు



రేచర్లపేట సమీపంలో కంటవారి వీధిలో మూడు రోజుల క్రితం పూర్తయిన రోడ్డు విస్తరణ

నాట్యదీపిక

- జట్టుకూలి కూతురు.. కూచిపూడిలో మేటి
- 15 వసంతాల ప్రాయంలో 60 ప్రదర్శనలు
- కూచిపూడి అరంగేట్రం నేడు



కొల్లి దీపిక

రాజమహేంద్రవరం కల్చరల్ :

‘గడ్డికోసుకునే పిల్లకి ‘గవన్నేరు’ మొగుడు కావాలా?’ 1967లో విడుదలైన పూలరంగడు సినిమాలో కథానాయకుడి ప్రశ్నకు ‘ఏం కాకూడదా?’ అంటూ అంత దీటుగా సమాధానం ఇస్తుంది కథానాయిక. నగరంలోని శ్రీవేంకటేశ్వర జనరల్ మార్కెట్‌లో ఏరోజు వేతనం ఆరోజు తెచ్చుకునే కొల్లి అప్పలనాయుడు ఓ జట్టుకూలీ. ఆయనకు ఇద్దరు అమ్మాయిలు. రెండో అమ్మాయి కొల్లి దీపికకు నాట్యంలో ఉన్న అభినివేశాన్ని గుర్తించి, ఆమెకు పదో ఏడు నుంచి అప్పలనాయుడు నాట్యంలో శిక్షణ ఇప్పిస్తున్నాడు. తండ్రి ప్రోత్సాహం, గురువుల ఆశీస్సులతో ఇప్పటికి 60 ప్రదర్శనల్లో పాల్గొన్న కొల్లి దీపిక శనివారం సాయంత్రం, ఆనం కళాకేంద్రంలో అతిరథ మహారథుల మధ్య పూర్తి స్థాయి కూచిపూడి అరంగేట్రానికి సిద్ధమవుతోంది.

ప్రాథమిక స్థాయి నుంచి..

ధవళేశ్వరం, ప్రగతి పాఠశాలలో వార్షికోత్సవాలు, ఇతర సందర్భాల్లో దీపిక వెస్టర్న్ డ్యాన్సుల బృందంలో పాల్గొనేది. దీపికలోని తపనను గుర్తించిన పాఠశాల కరస్పాండెంట్ జీఎస్ నాగరాజు దీపికను రాధాకృష్ణ కళాక్షేత్రలో ప్రవేశపెట్టారు. సంస్థ నిర్వాహకులు గోరుగంతు నారాయణ, ఉమాజయశ్రీలు చిన్నారిలో ప్రతిభను గుర్తించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అయినప్పటి నుంచి దీపికలో జిజ్ఞాస మరింత పెరిగింది. స్కూలుకు వెళ్లి వస్తూ నాట్యానికి సంబంధించిన ముద్రలను, ఇతర అభినయాంశాలను గుర్తుచేసుకుంటూ ఉండేది. రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో జరిగిన 12 గంటల నిర్విరామ సప్తనృత్యరూపకాల్లో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ వరల్డ్ రికార్డ్స్, వండర్ బుక్ సంస్థల నుంచి ప్రశంసాపత్రాలను అందుకుంది.

దూరదర్శన్ అందెలరవళిలో పాల్గొని, ప్రముఖుల ప్రశంసలను అందుకుంది. సిమ్లాలో జరిగిన అంతర్జాతీయ నృత్యపోటీల్లో దీపిక పాల్గొన్న బృందం కూచిపూడిలో ప్రథమ స్థానాన్ని గెలుచుకుంది.

కూచిపూడి అరంగేట్రం అంటే...

కూచిపూడి నాట్యంలో శబ్దం, తరంగం, పథం ధిల్లానా ఆదిగాగల నాలుగు అంశాల్లో ప్రావీణ్యం సంపాదించుకుంటే, అరంగేట్రానికి అర్హత లభిస్తుంది. ఈ దిశలో కొల్లి దీపిక వడివడిగా అడుగులు వేస్తూ రేపటి నాట్యసౌధానికి పునాదులను తయారు చేసుకొంటోంది. భవిష్యత్తులో సాటిలేని మేటి నృత్యకళాకారిణి కావాలన్న తన కలను సాకారం చేసుకోవడానికి సిద్ధమవుతోంది.

సాక్షి క్లాసిఫైడ్స్

స్థలం అమ్మకం
రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి.మీ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥లు ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గొడౌన్/ఫ్యాక్టరీకి పనికి వచ్చే స్థలం అమ్మకంనకు కలదు.
సెల్ : 9963337777

Real Estate

PLOT FOR SALE

■RJY పరిధిలో ''దివాన్ చెరువు'' BVC కాలేజి ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు. 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 98668 61196. [R-10392]

■RJY ఎయిర్‌పోర్టుకి 2 కి.మీ దూరంలో D.T.C.P ఇళ్ళ స్థలాలు, ఇండిపెండెంట్ ఇల్లు రూ.25 లక్షలు, అపార్ట్‌మెంట్ 2BHK రూ.17 లక్షలు. లోన్ సదుపాయం కలదు. సం॥ 99592 13157, 87906 12253 [R-308]

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96403 08635 [B-431]

■ కాకినాడ DTCP అప్రూవడ్ ఫ్లాట్స్ రామేశ్వరం E/F, 162 SY తొల్లంగి, W/F 168 SY. ADB Road E/F 200 SY. అమ్మకం సంప్ర: 9440578378 [C-617240]

FLAT FOR SALE

■రాజమండ్రి, బొమ్మూరు ఏరియా, రమాదేవి గార్డెన్స్ గ్రేటెడ్ కమ్యూనిటీలో E/F 2BHK డీలక్స్ ఫ్లాట్ ఫుల్ కబోర్డ్ & సీలింగ్ వర్క్ చేసిన గ్రౌండ్ ఫ్లోర్ విత్ రిజిస్ట్రేషన్‌తో 16 లక్షలకే అమ్మబడును. 93969 99669. [R-840339]

■Gannavaram, Vijayawada, Sai Constructions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

■2BHK S/F 1100 Sft Car Parking, G/Floor (No Brokers) Ramakrishna Nagar, Hukumpeta, Rajahmundry. Cont : 99859 37662 [V- 596759]

■ 1700 Sft 3 BHK Flats for sale east/west facing sasikantnagar near RTO Office Kakinada.Con: 7702128666 [C-884993]

Services

BUSINESS OFFER

■చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884224]

GOLD FINANCE

■బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-840348]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595428]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14246]

Education

■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597391]

■A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All) వన్ సిట్టింగ్ (Disc.). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc (All) & MBA డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

Wanted

■రాజమండ్రిలో ప్రముఖ ఆఫీసునందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 A.M. to 6.00 P.M) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-228]

■4th, 6th E.M. స్కూల్ పిల్లలు ఇద్దరికి (2) హోమ్ ట్యూషన్ 2 1/2 గం॥ ఇంగ్లీష్, మేథ్స్ బోధించుటకు టీచర్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: గోకవరం, 96764 87692. [R-840338]

■సౌది రెస్టారెంట్ లెబర్, వెయిటర్, ఎకౌటెంట్, లైట్ & హెవి డ్రైవర్. దుబాయ్ కంపెని లెబర్ 93941 33165, 94945 60315. Lic no: B0473/MUM/PAR/1000+/5/8502/2009 [R-840473]

■హాస్పటల్ నందు పనిచేయుటకు నర్సులు (ANM, GNM, B.Sc.,నర్సింగ్), కాంపౌండర్స్, ఆయాలు, సెక్యూరిటీగార్డ్స్, డ్రైవర్స్ వెంటనే కావలెను. అనుభవం గలవార్కి ప్రాధాన్యత. Cont : నవీన్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్, AVA రోడ్, రాజమండ్రి. [R-840345]

■ HYD లోని ప్రముఖ లి॥కం॥కై హెల్పర్స్, ప్యాకర్స్ ఆపరేటర్స్ అర్జంటుగా కా॥ జీ: 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ సంయుక్త ఎంటర్‌ప్రైజెస్. 42-190/1 జగద్గిరిగుట్ట HYD. Ph: 8464060664 [HA-9238]

■7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 88864 93209. [R-840343]

■A.Pలో ప్రముఖ Sharaగ్రూప్ ఆఫ్ కంపెనీలో పర్మినెంట్‌గా పనిచేయుటకు 26సం.లోపు అ:10-డిగ్రీ P/F యువకులు కావలెను. స్టైఫండ్ 8500+ఫ్రీ రూం, శిక్షణ తర్వాత 16,000.✆ 7036455939. [T-863182]

■ ప్రముఖ YMC సంస్థలో పర్మినెంటుగా పని చేయుటకు 18 సం॥నిండిన యువకులకు ఉచిత శిక్షణ. అ॥ 10-డిగ్రీ P/F, జీ: శిక్షణలో 6000-8000 ఫ్రీరూం, తర్వాత 16000/- నోఫీజు ✆ 9912380698. [T-863179]

■ మీ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్ రైటింగ్ వర్క్ చేయుటకు Male / Female కావలెను. నెలనెలా అధిక ఆదాయం పొందండి. వివరాలకు సంప్ర: 8465940389. [M-855882]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ రైల్వే, ఆర్మీ, నేవీ, ఏర్‌ఫోర్స్, CRPF, BSF, సివిల్, APSP, ITBP కై స్త్రీ/పు, శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ, ఫ్రీరూం, బో॥, జిమ్, వెంటనే ఫోన్ చే॥ తేజ అకాడమి. 9704544197 [W-596567]

■కాకినాడ, సర్పవరం జంక్షన్ సూర్య హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటికి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్ : 0884-2346677. [R-13461]

■Service Girls & Front Office Executive in our chinese restaurent, Good looking and best performance opp Karur Vysya Bank, Tilak Road, RJY. Interview : 12pm to 3pm. cell : 77801 11594. [R-10407]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టీడీపీ -బీజేపీ కూటమిని ఓడించండి

సీపీఎం జిల్లా కమిటీ పిలుపు

కాకినాడ సిటీ : కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీచేస్తున్న తెలుగుదేశం -బీజేపీ కూటమి అభ్యర్థులను ఓడించాలని సీపీఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిగి ఏడేళ్లవుతున్నా తిరిగి ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో తెలుగుదేశం ప్రభుత్వం ఉందని, కోర్టు ఆదేశాలిస్తేనేగాని ఎన్నికలు జరపని దౌర్భాగ్య పరిస్థితిలో సీఎం చంద్రబాబు ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు జరగకుండా ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేసిందన్నారు. పట్టణ పౌరసేవలన్నింటికీ చార్జీలు వసూలు చేస్తూ ప్రజలపై భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సొంతిల్లు లేక, అద్దెలు చెల్లించలేక నానా ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలిచ్చేందుకు భూములు ఉండవని, కార్పొరేట్ సంస్థలకు వేలకువేల ఎకరాలు ఉదారంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతతత్వాన్ని పెంచి పోషిస్తోందని విమర్శించారు. ఈ నెల 29న జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార తెలుగుదేశం-బీజేపీ అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. 2, 20, 8, 9 డివిజన్లలో వామపక్షాలకు చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దువ్వా శేషుబాబ్జి కోరారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన శాస్త్రవేత్తలు పీఎం భార్గవ, యూవీరావులతో పాటూ ఉత్తరప్రదేశ్‌లో మృతిచెందిన చిన్నారులకు సంతాపం ప్రకటించారు. బేబీరాణి, పలివెల వీరబాబు, కె.ప్రసాద్, అజయ్‌కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, జీఎస్‌ఆర్ కృష్ణ పాల్గొన్నారు.

రుణమాఫీ సొమ్ము విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

కాకినాడ సిటీ : ప్రభుత్వం ప్రకటించిన మూడో విడత రుణమాఫీ సొమ్మును తక్షణం విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి చెల్లుబోయిన కేశవశెట్టి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకొచ్చిన వెంటనే డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్రమోదీ మూడేళ్లు దాటుతున్నా నేటికీ వాటి అమలుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మూడో విడత రుణమాఫీ అమలు చేయాలని, అరవై సంవత్సరాలు నిండిన రైతులకు పింఛన్ సౌకర్యం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును 2018- 2019 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని రైతులను సీఎం చంద్రబాబునాయుడు మభ్యపెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు సంఘం నాయకులు గుబ్బల రమేష్, మాడుస్వామి, అంజిబాబు, ప్రసాద్, వాసుల పాల్గొన్నారు.

వాట్సాప్‌లో 583 సమస్యలకు పరిష్కారం

జిల్లా ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ క్రైం : ప్రజలకు మెరుగైన సేవలు, సత్వర పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన పోలీస్ హెల్ప్‌లైన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన 583 సమస్యలకు పరిష్కారం చూపినట్టు జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మంచి పోలీసింగ్, పోలీసు సేవల సరళీకృతం కోసం జూన్ 29న హెల్ప్‌లైన్ తూర్పుగోదావరి జిల్లా పోలీస్ 9494933233 వాట్సాప్ నంబర్‌ను ఆవిష్కరించామన్నారు. అప్పటి నుంచి నేటి వరకూ వాట్సాప్ ద్వారా జిల్లా నలుమూలల నుంచి 591 ఫిర్యాదులు రాగా, ఇందులో 583 సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. వీటిలో 110 సమస్యలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఇంకా తమ వద్ద 8 పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం వ్యయప్రయాసలకోర్చి మారుమూల ప్రాంతాల నుంచి పోలీస్‌స్టేషన్లకు రానవసరం లేదని, సమస్యను వాట్సాప్ నంబర్‌కు తెలియజేస్తే సత్వర పరిష్కారం అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

డాక్టర్ ఫిల్‌హిస్ట్‌తో సాయి ఆసుపత్రి ఒప్పందం

అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తున్నారన్న యూకే వైద్యనిపుణులు ఫిల్‌హిస్ట్

కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ): అంతర్జాతీయ ప్రమాణాలతో ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని, ఇక్కడ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించే దిశగా తన ప్రయత్నం ఉంటుందని యూకే వైద్యనిపుణుడు డాక్టర్ ఫిల్‌హిస్ట్ అన్నారు. రాజమహేంద్రవరం సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయి ఆసుపత్రిలో అత్యుత్తమ ప్రమాణాలు కలిగిఉన్నాయని, ఆ దిశగా ఆ ఆసుపత్రితో తాము ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇండియాలో చాలా క్లిష్టమైన కీళ్లమార్పిడి ఆపరేషన్లు చేస్తున్నారని, యూకేలో అయితే ఈ ఆపరేషన్లు ప్రారంభదశలోనే ఉన్నాయన్నారు. ఆసుపత్రి అధినేత డాక్టర్ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఫిల్‌హిస్ట్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల కీళ్ల శస్త్రచికిత్సల్లో మరిన్ని మెళకువలు, కొత్త విధానాలు నేర్చుకునే వీలుందన్నారు. దీనికిగాను ఉభయగోదావరి జిల్లాలోని ఆర్థోపెడిక్ వైద్యులందరితో ఒకరోజు వర్క్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ శస్త్రచికిత్స వ్యయం చాలావరకు తగ్గిందని, భవిష్యత్తులో మరింత తగ్గనుందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఈవో నాగేంద్ర, వైద్యులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న యూకే వైద్యనిపుణుడు డాక్టర్ ఫిల్‌హిస్ట్, డాక్టర్ కె.విజయ్‌కుమార్

శృంగవ్రణంతో.. ప్రాణభంగం

● పశువ్యాధుల్లో ప్రమాదకరం.. కొమ్ము క్యాన్సర్ ● సకాలంలో చికిత్సతో మూగజీవులు సురక్షితం

రాయవరం (మండపేట) :



డాక్టర్ ఎం.రామకోటేశ్వరరావు

రైతులు సాకే పశువులకు సోకే వ్యాధుల్లో ప్రాణాంతకమైనది కొమ్ము (శృంగం) క్యాన్సర్. దీనిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా మూగజీవి ఊపిరి గాలిలో కలిసిపోతుంది. పశువుల్లో ఎద్దులకు ఎక్కువగా ఈ వ్యాధి వస్తుంది. సేద్యకృషిలో రైతుకు కొండంత అండగా నిలిచే ఎద్దుల్లో ఒక్కోదాని విలువా నేడు కనీసం రూ.50 వేల వరకు ఉంది. పాడి పశువుల ధరలూ ఎక్కువగానే ఉన్నాయి. అంత విలువైన పశువులను కాపాడుకునేందుకు రైతులు కనీస చర్యలు తీసుకోవాలని రాయవరం ఏరియా పశువైద్యశాల ఏడీ డాక్టర్ రామకోటేశ్వరరావు సూచిస్తున్నారు. పాడి పశువుల్లో కొమ్ము క్యాన్సర్ సంభవిస్తే పాల ఉత్పత్తి తగ్గిపోతుందంటున్నారు. కొన్ని సందర్భాల్లో పశువులు మరణించే ముప్పు ఉందంటున్నారు. దీన్ని తొలిదశలోనే గుర్తిస్తే సరైన చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చంటున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..



ఇవీ కారణాలు..

ఈ వ్యాధి ఎక్కువ వయసు మళ్లిన ఎడ్లలో వస్తుంది. ఆవు కోడెలలో తక్కువ కనిపిస్తుంది. కొమ్ము క్యాన్సర్ గేదెలలో చాలా అరుదుగా వస్తుంది. ఎక్కువగా కొమ్ములు పొడవుగా ఉన్న జాతి పశువులలో వస్తుంది. చర్మం తెలుపు రంగు పశువులలో ఎక్కువగా కనిపిస్తుంది. నాటు రకం ఎడ్లలో ఈ వ్యాధి ప్రభావం తక్కువ. వ్యవసాయ పనులకు ఉపయోగించే పశువులలో తాడును కొమ్ము బుడం దగ్గర గట్టిగా కట్టడం వల్ల, వ్యవసాయ పనులు చేసే సమయంలో కాడిమాను తరచూ కొమ్ములకు తగలడం ద్వారా కొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశః ఉంది. కొన్ని సందర్భాలలో కొమ్ములకు మంచి ఆకారం రావడానికి వాటిని చెక్కినప్పుడు కొమ్ము చిగురుకు గాయమై క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కొన్ని సమయాల్లో పశువులు పోట్లాడడం వల్ల కూడా కొమ్ములకు గాయాలై క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. ఎడ్లు ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో రైతులు ఎద్దుల కొమ్ములకు రంగులు, వార్నిష్, తారు పూస్తారు. అవి కొమ్ముల్లో ఉండే కణజాలానికి హాని కలిగిస్తాయి. పశువులపై సూర్య కిరణాలు ఎక్కువగా పడితే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ఎద్దులను వ్యవసాయ పనులకు ఉపయోగించినప్పుడు ఎక్కువ సమయం ఎండలో తిప్పుతారు. ఆవులు, ఎద్దులు, గేదెలను షెడ్లలో ఉంచి పోషించడం వల్ల వీటిలో వ్యాధి తక్కువగా వస్తుంది. వృషణాలను కొట్టిన ఎడ్లలో కొమ్ము క్యాన్సర్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వీటిలో టెస్టోస్టిరాన్, ఆండ్రోసన్ హార్మోన్‌ల శాతం తగ్గడం కూడా ఓ కారణం. కొన్ని రకాల వైరస్‌తో కలిగే వ్యాధుల వల్ల కూడా ఈ వ్యాధి వస్తుంది. పశువుల పోషణ సరిగ్గా లేనపుడు కొన్ని రకాల విటమిన్‌ల లోపమూ క్యాన్సర్‌కు దారితీస్తుంది. పశువుల్లో ఉండే అంతర్ పరాన్న జీవుల వల్ల పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో కొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.

చికిత్స ఇలా..

శస్త్ర చికిత్స ద్వారా వ్యాధి సోకిన కొమ్మును పూర్తిగా తొలగించాలి. గాయానికి కుట్లు వేసి యాంటీ సెప్టిక్ ద్రావణంతో శుభ్రం చేయాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. 45 రోజులలో పశువు పూర్తిగా కోలుకుంటుంది. దీర్ఘకాలికంగా ఉండే క్యాన్సర్‌కు శస్త్ర చికిత్స చేసినప్పటికీ మళ్లీ వచ్చే అవకాశం ఉంది.

ఇవీ వ్యాధి లక్షణాలు..

వ్యాధి సోకిన పశువులు ప్రారంభదశలో తరచుగా తలను ఊపుతూ ఉంటాయి. వ్యాధి సోకిన కొమ్మును గట్టిగా ఉండే బండలు, స్తంభాలకు, దూలాలకు రుద్దుతూ ఉంటాయి. నొప్పి వల్ల కొమ్మును కాళ్లతో కొడుతూ ఉంటుంది. వ్యాధి సోకిన కొమ్మువైపు తలను వంచుతూ ఉంటుంది. కొమ్ము నుంచి చీము, రక్తం వస్తుంది. ముక్కు రంధ్రం నుంచి కొద్దిగా రక్తం వచ్చే అవకాశం ఉంది. కొమ్ము ఒక వైపు వంగి ఉంటుంది. దాని నుంచి దుర్వాసన వస్తుంది. దీర్ఘకాలిక కొమ్ము క్యాన్సర్‌లో కొమ్ము బుడం నుంచి కాలిఫ్లవర్ మాదిరిగా కండ పెరుగుతూ వస్తుంది. ఇది చాలా ప్రమాదకరం.

ఎక్స్‌పో టాప్.. పల్ల వెంకన్న నర్సరీ



సీఎం చంద్రబాబు నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న పల్ల వెంకటేష్

కడియం (రాజమహేంద్రవరం రూరల్) : విజయవాడ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఆవరణలో జరిగిన ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పోలో స్థానిక పల్లవెంకన్న నర్సరీ ఏర్పాటు చేసిన స్టాల్ మొదటిస్థానంలో నిలిచింది. ఎక్స్‌పోలో దాదాపు 125 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఉద్యానశాఖ కమిటీ ద్వారా ఉత్తమ స్టాల్స్‌ను ఎంపిక చేసి బహుమతులు, అవార్డులు అందజేశారు. పల్ల వెంకన్న నర్సరీ రైతు పల్ల వెంకటేష్ గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నుంచి సర్టిఫికెట్, నగదు బహుమతి, మెమెంటోలను అందుకున్నారు. కార్యక్రమంలో ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల వెన్నంటే ఏపీ జేఏసీ అమరావతి

కాకినాడ సిటీ : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పోరాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) ఉద్యోగుల వెన్నంటే ఏపీజేఏసీ అమరావతి ఉంటుందని చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో చేపట్టే మిలియన్ మార్చ్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం స్థానిక రెవెన్యూభవన్‌లో జరిగింది. బొప్పరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మిలియన్ మార్చ్‌లో సీపీఎస్, ఓపీఎస్ అనేతేడా లేకుండా ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానంపై సంబందిత బిల్లులో మార్పులు చేర్పులకు కేంద్రం 2018 సెప్టెంబర్ ఒకటి వరకు అవకాశం ఇవ్వగా ఆ ప్రకారం పలు రాష్ట్రాలు కమిటీలు వేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీపీఎస్ అంశంపై కమిటీ వేసేందుకు చొరవ చూపాలన్నారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ఏపీజేఏసీ పరంగా కలిసి మాట్లాడామని సీపీఎస్ ఉద్యోగులతో చర్చలు జరపడానికి అంగీకరించారన్నారు. ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం కోరిన విధంగానే 5 సంవత్సరాల కాలపరిమితితో షరతులతో కూడిన కారుణ్య నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. సమావేశంలో జేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ టీవీ ఫణిపేర్రాజు, జిల్లా చైర్మన్ పితాని త్రినాథరావు పాల్గొన్నారు.

పద్మనాభ పవర్ పెట్రోల్ పంపు సీజ్

నీళ్లు కలసినట్టు నిర్ధారణ



కల్తీ ఎలా జరిగిందో డీఎస్‌ఓ రవికుమార్‌కు వివరిస్తున్న సేల్స్‌మన్

తుని రూరల్ : తుని మండలం తేటగుంట శివారు ఎర్రకోనేరు వద్ద పద్మనాభ ఫ్యూయల్స్ బంకులో పవర్ పెట్రోల్ పంపును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి.రవి కుమార్ సీజ్ చేశారు. శుక్రవారం ఈ బంకులోపలువురు ద్విచక్ర వాహనదారులు పవర్ పెట్రోల్ కొట్టించుకున్నారు. రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లాక 20కి పైగా వాహనాలు నిలిచిపోవడంతో పరిశీలించగా పెట్రోల్ నీళ్లతో కల్తీ అయినట్టు గుర్తించారు. మొదట్లో తమకు ఎటువంటి సంబంధం లేదన్న యాజమాన్యం తర్వాత వాహనాలను మరమ్మతులు చేయించారు. బాధితులు తహసీల్దార్, ఎంఎస్‌ఓ, డీఎస్‌ఓలకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి బంకును తనిఖీ చేయాలని ఆదేశించినట్టు డీఎస్‌ఓ తెలిపారు. పవర్ పెట్రోల్ పంపులో నీళ్లు కలసినట్టు నిర్ధారణ జరిగిందన్నారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు పవర్ పెట్రోల్ విక్రయాలని నిలిపివేయాలని యాజమాన్యాన్ని ఆదేశించామన్నారు. పైపులైను లీకేజీ వల్లే నీళ్లు కలిశాయని హిందుస్తాన్ పెట్రోలియం సేల్స్‌మన్ నితీష్‌కుమార్ తెలిపారన్నారు. పైపులైనుకు మరమ్మతులు చేసి ఎన్‌ఓసీ సర్టిఫికెట్ జత చేసిన తర్వాత పవర్ పెట్రోల్ విక్రయాల పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తనిఖీ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

కాగా 90శాతం పెట్రోల్‌లో పదిశాతం ఇథలిన్‌ను కలిపి వినియోగదారులకు విక్రయిస్తారని నితీష్‌కుమార్ తెలిపారు. నీళ్లను ఆకర్షించే గుణం ఇథలిన్‌కు ఉందని, వర్షానికి పైపులైను లీకై పెట్రోల్ రంగుమారిందన్నారు. వినియోగానికి పనికిరాదని వివరించారు. తనిఖీల్లో పెద్దాపురం ఏఎస్‌ఓ పురుషోత్తం కుమార్, ఎంఎస్‌ఓ డీఎస్‌ఎస్‌ఆర్ మూర్తి, తహసీల్దార్ బి.సూర్యనారాయణ, వీఆర్వో రామన్నదొర పాల్గొన్నారు. కాగా పెట్రోల్ బంకుల్లో తరచు తనిఖీలు నిర్వహించి, కల్తీ నిరోధానికి చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేశారు.

ఆస్తులు అడ్డదారిలో అమ్మితే ఏం చేస్తున్నారు?

- కేవీఐసీ బృందాన్ని నిలదీసిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- అంబరు చరఖా స్థల విక్రయ వివాదంపై విచారణ
- ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్న అధికారులు

రావులపాలెం(కొత్తపేట) :

మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఏర్పాటు చేసిన జిల్లా ఖాదీ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆస్తులను అడ్డదారిలో అమ్ముకుంటున్నా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్(కేవీఐసీ) అధికారులు ఏం చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రావులపాలెంలో సుమారు 40 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన అంబరు చరఖా కేంద్రం స్థలాన్ని ఇటీవల జిల్లా ఖాదీ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ సభ్యులు విక్రయించడంపై తలెత్తిన వివాదం నేపథ్యంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి విశాఖలో కేవీఐసీ డైరెక్టర్ ఆర్‌కే చౌదరిని జూలై 19న కలిసి ఫిర్యాదు చేశారు. విచారణ చేయాలని పలుమార్లు ఫోన్‌లో అధికారులను కోరారు. దీంతో శుక్రవారం డైరెక్టర్ చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ జీఎస్‌ఆర్ సుబ్రహ్మణ్యం బృందం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో అంబరు చరఖా వద్ద విచారణ చేపట్టింది. గ్రామ పెద్దలు, స్థానిక ఖాదీ ఒడుకు, నేత కార్మికులు, సంస్థ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ సంస్థ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకూ నిర్వహణ నిమిత్తం రూ.1.50 కోట్లు రుణంగా మంజూరు చేశామన్నారు. వీటి నిమిత్తం తనఖాగా రావులపాలెం అంబరు చరఖా తోపాటు జిల్లాలోని ఈ సంస్థ స్థలాలకు సంబంధించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు ముంబాయిలోని కేవీఐసీ ప్రధాన కార్యాలయం లాకర్లలో ఉంటాయన్నారు. ఈ స్థలాలను అమ్మే అధికారం, హక్కు ఎవ్వరికీ లేవని స్పష్టం చేశారు. తప్పనిసరి పరిస్థితి వస్తే కలెక్టర్‌కు మాత్రమే విక్రయించే అధికారం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్పందిస్తూ రూ.1.50 కోట్లు మంజూరు చేస్తే ఇక్కడ కార్మికులు వేతనాలు లేక ఏళ్ళ తరబడి ఎందుకు ఎదురుచూడాల్సి వస్తోందని, సంస్థ సభ్యులే వచ్చిన సొమ్మును కాజేస్తున్నా ఎందుకు పట్టించుకోరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.కోట్ల విలువైన స్థలాన్ని అడ్డదారిలో విక్రయిస్తే తాను ఫిర్యాదు చేసేంతవరకూ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అధికారులు వివరణ ఇస్తూ స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నించిన సంస్థ సభ్యులకు నోటీసులు ఇచ్చామని, ఇప్పటికే సెక్రటరీ రాజీనామా చేశాడని స్థల రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేసుకున్నందున క్రిమినల్ చర్యలకు వెళ్ళలేదని చెప్పారు. జగ్గిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ చోరీకి పాల్పడిన వ్యక్తి సొత్తును తిరిగి ఇచ్చేస్తే శిక్ష ఉండదా అని ప్రశ్నించారు. వెంటనే స్థలాన్ని విక్రయించబోయిన కమిటీ సభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థల విక్రయ సమయంలో వేతనాలు ఇస్తామని చెప్పి తమతో సంతకాలు పెట్టించుకున్నారని కొందరు మహిళలు అధికారులకు చెప్పారు. దీంతో అధికారులు పాత కమిటీని రద్దు చేసి వచ్చేనెల 11న ఎమ్మెల్యే సమక్షంలో సంస్థ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఎన్నిక చేస్తామన్నారు. అంబరు చరఖాను యథావిధిగా కొనసాగేలా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఎమ్మెల్యే ఫిర్యాదుతోనే స్థలం అక్రమ విక్రయ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రసుత్తమున్న కార్మికుల్లో ఎందరికి వేతనాలు, పీఎఫ్, ఇతర బకాయిలు ఇవ్వాలో వివరాలను ఇవ్వాలని ప్రస్తుత కార్యదర్శి జి. శివరామకృష్ణను ఆదేశించారు. ఎంపీపీ కోట చెల్లయ్య, జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ దండు సుబ్రహ్మణ్యవర్మ, ఎంపీటీసీలు కర్రి వీర్రెడ్డి, జవ్వాది రవిబాబు, బొక్కా ప్రసాద్, కొండేపూడి రామకృష్ణ, వార్డు మెంబర్లు మల్లిడి తిరపారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, గ్రామ పెద్దలు గొలుగూరి మునిరెడ్డి, ద్వారంపూడి సుధాకరరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి, అంజనీకుమార్‌రెడ్డి, పడాల పరమేశ్వరరెడ్డి, కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కేవీఐసీ అధికారులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

నంద్యాలలో జక్కంపూడి విజయలక్ష్మి ప్రచారం



నంద్యాలలో ప్రచారం చేస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి, జక్కంపూడి రాజా తదితరులు

దానవాయిపేట : ఉప ఎన్నికల నేపథ్యంలో నంద్యాలలో వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా , సంతనూతలపాడు ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్, పశ్చిమ గోదావరి జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యోగేంద్రబాబు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతమ్, కార్పొరేటర్ బొంతా శ్రీహరి, మేడ పాటి అనిల్ రెడ్డి తదితరులు ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీ నవరత్నాలు పథకాలను వివరించారు.

నంద్యాల ఓటమితోనే చంద్రబాబు పతనానికి నాంది

కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు శ్రీనగేష్

తాడితోట :

నంద్యాల ఓటమితోనే చంద్రబాబు పతనానికి నాంది పలుకుతారని కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు నక్కా శ్రీనగేష్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకి ఓటమి భయం పట్టుకుందన్నారు. గత ఎన్నికల్లో నిమ్నవర్గాలు ఓట్లు వేయలేదనే అక్కసుతో దళితులపై దాడులు, మంత్రులతో దళితులపై విమర్శలు చేయిస్తున్నారన్నారు. ఇటీవల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్ నిమ్నజాతి మనోభావాలను దెబ్బతీశాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించకపోవడం దారుణమన్నారు.

నంద్యాల ఉపఎన్నికలో తెలుగు దేశం పార్టీకి దళితులు గుణపాఠం చెప్పాలన్నారు. గతంలో చంద్రబాబు కూడా దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు మంత్రులు ఆయన బాటలో నడుస్తున్నారన్నారు. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు పదేళ్లు ఇచ్చారని, విద్యా, ఉద్యోగాల్లో కుల వివక్ష పోయేవరకూ శాశ్వత రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. టీడీపీ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నా దళిత నాయకులమని చెప్పుకుంటున్న కారెం శివాజీ, జూపూడి ప్రభాకర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. వారు ఉద్యమ నాయకులు కాదని, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ తెచ్చుకున్న నాయకులని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో బూసి వజ్రనాథ్, జేబీ గిరిధర్, దారా శేషు, సాదీనాథన్, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనగేష్

క్రైం కార్నర్

బైక్ ఢీకొని బాలికకు గాయాలు

రాజమహేంద్రవరం క్రైం : మోటారుసైకిల్ ఢీకొన్న ఘటనలో బాలికకు గాయాలయ్యాయి. భాస్కర నగర్‌కు చెందిన కె.రమణమ్మ అనే బాలిక నడిచి వెళుతుండగా సీటీఆర్ఐ వద్ద మోటారు సైకిల్ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

లారీ డ్రైవర్ పై దాడి

పశ్చిమ గోదావరి జిల్లా దుద్దుకూరుకు చెందిన లారీ డ్రైవర్ గాలింకి ఏసు అనపర్తికి లోడుతో వెళ్లాడు. అక్కడ అన్‌లోడ్ చేసి తిరిగి ప్రయాణంలో వస్తుండగా గురువారం అర్ధరాత్రి రాజమహేంద్రవరం ఐదు బళ్ల మార్కెట్ వద్దకు వచ్చే సరికి నాని, కృష్ణ, గంజి, మనో అనే నలుగురు యువకులు లారీని ఆపి డబ్బులు ఇవ్వాలన్నారు. డ్రైవర్‌ను కిందకు దించి దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గోదావరి రైల్వే స్టేషన్‌లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి (సుమారు 42 ఏళ్లు) ట్రాక్‌పై మృతి చెందాడు. అతడి చొక్కా కాలర్‌పై విజన్ టైలర్స్, పాలకొల్లు అని లేబుల్ ఉందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ వి.రామారావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు రాజమహేంద్రవరం జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

యువకులకు గాయాలు

కోరుకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్దకు పెట్రోల్ కొట్టించుకునేందుకు ఒక ట్రాక్టర్ వచ్చింది. పెట్రోల్ కొట్టించుకున్న తరువాత ట్రాక్టర్‌ను బంక్ పక్కన ఆపారు. అయితే పెట్రోల్ బంక్‌లో పనిచేసే యువకుడు ట్రాక్టర్ ను స్టార్ట్ చేశాడు. దీంతో ఒక్కసారిగా ముందుకు దూకి బంక్ దిమ్మకు గుద్దుకొని ఆగిపోయింది. ఈ సంఘటనలో పెట్రోల్ బంక్‌లో పనిచేసే ఆర్.ఏసుబాబు, పెట్రోల్ కొట్టించుకునేందుకు వచ్చిన సర్రా రాంబాబు గాయాలపాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు.

మోటారుసైకిలిస్టుకు గాయాలు

కొంతమూరుకు చెందిన దండమూడి రవికిరణ్ మోటారు సైకిల్‌పై వెళుతుండగా క్వారీ సెంటర్ వద్ద కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అత్యాచారయత్నం కేసులో ఐదేళ్ల జైలు

బాలికపై అత్యాచారయత్నం చేసిన నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2014 జనవరి ఒకటో తేదీన రాజమహేంద్రవరం సీతంపేటలోని కృష్ణనగర్ కు చెందిన షేక్ అహ్మద్ వలీ తన పక్కింట్లో ఉంటున్న ఆరేళ్ల బాలికపై అత్యాచారయత్నం చేశాడు. ఆ సమయంలో బాలిక తల్లి రావడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ రమేష్ కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం 1వ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కోర్టుకు పంపారు. విచారణ చేపట్టిన జడ్జి ఏవీ రవీంద్రబాబు గురువారం తీర్పునిచ్చారు. నిందితుడికి ఐదేళ్ల జైలుతో పాటు రూ.2 వేలు జరిమానా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి.శేషయ్య వాదనలు వినిపించారు.


అష్టలక్ష్ములకు అలంకరణలు




పసుపు కొమ్ములతో ఆదిలక్ష్మి




ధాన్యపురాశులతో ధాన్యలక్ష్మి



రవికల గుడ్డలతో ధైర్యలక్ష్మి




కుంకుమపొట్లాలతో గజలక్ష్మి



బొమ్మలతో సంతానలక్ష్మి



గాజులతో విజయలక్ష్మి



పెన్నులతో ఐశ్వర్యవిద్యాలక్ష్మి



నోట్లతో ధనలక్ష్మి

రాజమహేంద్రవరం కల్చరల్ : శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా వంకాయల వారి వీధిలోని అష్టలక్ష్మీ ఆలయంలో అమ్మవార్లకు అష్టవిధ అలంకరణలు చేశారు. మూలవిరాట్టులైన లక్ష్మీనారాయణులకు విశేష అలంకరణలు చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అలంకరణ, పూజలలో ఉపయోగించిన వస్తువులను భక్తులకు వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జె.భాస్కరగుప్తా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విజిలెన్స్ దాడి


తాడితోట : రాజమహేంద్రవరం విజిలెన్స్ డీఎస్పీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న చౌకధరల దుకాణాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని 50, మల్లికార్జున నగర్‌లోని 68, గాంధీపురంలోని 81, సింహాచల నగర్‌లోని 91 నంబర్ల షాపులపై దాడులు చేశారు. ఈ షాపుల్లో 13వేల కేజీలు బియ్యం గల్లంతైనట్టు గుర్తించారు. డీలర్లపై కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు, తహసీల్దార్ గోపాలరావు పాల్గొన్నారు.

వేధించిన వ్యక్తికి జరిమానా

రాజమహేంద్రవరం క్రైం : 2015 ఏప్రిల్ 25వ తేదీన టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ చింతల మంగాలక్ష్మి డ్యూటీ నిమిత్తం రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఒడిశాకు చెందిన గుజ్జా తేజారావు ఆమెతో అనుచితంగా ప్రవర్తించాడు. దీనిపై టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం 7వ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కోర్టుకు పంపారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో రూ 5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో 3 నెలలు జైలుశిక్ష అనుభవించాలన్నారు.

ప్రకృతి చిత్రం

నేడు ఫొటోగ్రఫీ డే




శివలింగం పై నుంచి జారుతున్న నీటిజల్లు



వరద ఉధృతి నడుమ గోదావరి నిత్య హారతి



బియ్యాన్ని దంచుతున్న గిరిజన మహిళ



హేవలాక్ వంతెనపై మంచుదుప్పటి



పాపి కొండల్లో గిరిజనుల కొమ్ము నృత్యం

ఫొటోలు : గరగ ప్రసాద్

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కాసన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రెసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'దేవ్ దేవిద్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమనాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసెన్పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లిరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజారా
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

తూర్పుగోదావరి | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

అంకెలు కలపండి.. రంగులు వేయండి



కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



హంస కదా... నా చెలియా..

ప్రకృతి మనుషులనే కాదు... ప్రతి ప్రాణినీ పరవశింపజేస్తుంది. జంతువులు, పక్షులు...కావేవీ ప్రేమకతీతం. ఆహ్లాదకరమైన వాతావరణలో ప్రేమికుల జంటలు ఎలా ఊసులు కలబోసుకుంటాయో...ఈ బాతులు కూడా అలానే ప్రేమ ఊసులు చెప్పుకొంటున్నట్టు ఉన్నాయి కదూ..! లాహిరి లాహిరిలో అంటూ వయ్యారంగా కుళాయి చెరువు, పార్క్ చెరువులో బాతు జంటలు సందడి చేశాయి. ఆ బాతు జంటలను చూసిన సందర్శకులు మురిసిపోయారు.





ఆదివారం సాయంత్రం సమయంలో కుళాయి చెరువు పార్క్ చెరువులో రెండు బాతులు అలా అలా చెరువులో..

ఫొటోలు : కిషోర్

ప్రకృతికి పురస్కారం



అవార్డు గెలుచుకున్న పల్లె చిత్రం

బోట్‌క్లబ్ : ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా గురువారం విజయవాడలో నిర్వహించిన పోటీల్లో కాకినాడ ఫొటోగ్రాఫర్ వి.అరుణ్‌కుమార్ కు అవార్డు లభించింది. బ్లాక్ అండ్ వైట్ ఫొటో విభాగంలో 'రే ఆఫ్ మార్నింగ్' ఫొటోకు ఆయనకు అవార్డు లభించింది. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఓపీ శర్మ చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు అరుణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనను నగర ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోడి వెంకట్, అసోసియేషన్ సభ్యులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న ఫోటోగ్రాఫర్ వి. అరుణ్‌కుమార్

అమ్మవార్లకు స్వర్ణ కిరీటాల అలంకరణ

అమలాపురం టౌన్ :

కోనసీమ పెళ్లిళ్ల వెంకన్నగా పేరొందిన అమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవార్లు అలివేలు మంగ తాయారు, బీబీ నాంచారమ్మలకు రూ.12 లక్షల వ్యయంతో 331 గ్రాముల బంగారంతో తయారు చేయించిన స్వర్ణ కిరీటాలను శుక్రవారం ఉదయం అలంకరించారు. భక్తులు ఇచ్చిన బంగారంతో తయారు చేసిన ఈ కిరీటాలను స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కుమారుడు నిమ్మకాయల రంగయ్యనాయుడు, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ చేతుల మీదుగా వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవార్లకు అలంకరించారు. వైఖానస ఆగమ పండితుడు పాణింగిపల్లి సూర్యనారాయణాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట సత్యనారాయణాచార్యులు తొలుత స్వర్ణ కిరీటాలకు సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం కిరీటాల ధారణ కనుల పండువగా సాగింది. ఆలయ చైర్మన్ కర్రి రామస్వామి (దత్తుడు), ఈవో వీవీవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, స్థానిక వార్డు కౌన్సిలర్ తిక్కిరెడ్డి ఆదిలక్ష్మి, ధర్మకర్తలు కుంచే వెంకన్నబాబు, ఆచంట మూలాస్వామి, తోట విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

స్వామి వారికి 110 గ్రాముల బంగారు వక్ష స్థలం

స్వర్ణ కిరీటాల అలంకరణ సందర్భంగా స్వామి వారికి వక్ష స్థలాన్ని బంగారంతో తయారు చేయించేందుకు ప్రముఖ వ్యాపారి, ఆలయ ధర్మకర్త రేపాక సత్యనారాయణ 100 గ్రాములు, గ్రంధి సురేష్ 10 గ్రాముల బంగారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.



అమ్మవార్లకు అలంకరించేందుకు స్వర్ణ కిరీటాలు తీసుకుని వెళుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, ఆలయ ధర్మకర్తలు, పండితులు

రత్నగిరి వనదుర్గమ్మకు ఘనంగా చండీహోమం

అన్నవరం : శ్రావణమాసం నాలుగో శుక్రవారం పర్వదినం సందర్భంగా రత్నగిరి వనదేవత శ్రీ వనదుర్గమ్మ వారికి ఘనంగా చండీహోమం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించిన పండితులు అనంతరం మంత్రోచ్ఛరణలతో హోమాన్ని ప్రారంభించారు. ఉదయం11:10 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి ఘనంగా పూర్ణాహుతి నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఇన్‌ఛార్జి ఈఓ ఈరంకి జగన్నాథరావు, ఏఈఓలు ఎంకేటీఎన్‌వీ ప్రసాద్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముష్టి కామశాస్త్రి, ప్రధానార్చకుడు కొండవీటి సత్యనారాయణ, వ్రత పురోహితులు చల్లపిల్ల ప్రసాద్, మూర్తి, ప్రసాద్, శ్రీవనదుర్గ అమ్మవారి ఆలయ అర్చకులు బులుసు సుబ్రహ్మణ్యం, గాడేపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

శ్రీఅనంతలక్ష్మికి కుంకుమ పూజలు

శ్రీసత్యదేవుని ఆలయంలో దేవేరి శ్రీ అనంత లక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకూ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.



శ్రీవనదుర్గ అమ్మవారికి చండీహోమం పూర్ణాహుతిలో పాల్గొన్న చైర్మన్ ఐవీ రోహిత్, ఇన్‌ఛార్జి ఈఓ జగన్నాథరావు, పండితులు

కవిత్వాన్ని ప్రజలకు చేరువ చేసినవాడు శ్రీశ్రీ

రాజమహేంద్రవరం కల్చరల్ : కవిత్వాన్ని భూమార్గం పట్టించి ప్రజలకు చేరువ చేసిన కవి శ్రీశ్రీ అని విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ బి.వి.యస్.మూర్తి అన్నారు. విశ్రాంత బ్యాంక్ మేనేజర్ చెరుపల్లి గాంగేయశాస్త్రి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం, ఖడ్గసృష్టిలోని కవితలతో రూపొందించిన సీడీని శుక్రవారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో తెలుగురథం సంస్థ వ్యవస్థాపకుడు కొంపెల్ల శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ దేవులపల్లి కృష్ణ శాస్త్రి భావకవిత్వం తెలుగు సాహితీ జగత్తును ఒక ఊపు ఊపుతున్న రోజుల్లో, శ్రీశ్రీ కవిత్వం సాహిత్యాన్ని మరో మలుపుతిప్పిందన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న శుభోదయం ఇన్‌ఫ్రా అధినేత కె. లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ నేటి తరానికి శ్రీశ్రీ కవితామాధుర్యం తెలియడానికి ఇటువంటి సీడీలు ఉపయోగపడతాయన్నారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ యస్.పి. గంగిరెడ్డి, సి.డి.రూపకర్త చెరుకుపల్లి గాంగేయశాస్త్రి పాల్గొన్నారు.



మహాఖడ్గం సీడీని ఆవిష్కరిస్తున్న కొంపెల్ల శర్మ, ఇతర ప్రముఖులు

Smile Please

వేయి పదాలతో చెప్పలేని భావాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు అంటారు. అందులోనూ తలపులను మది తలుపులు మూసేసి మరీ ప్రక్షిప్తం చేసే ఛాయాచిత్రంలో బోలెడన్ని భావాలు. ఎన్నో జ్ఞాపకాలు. మాన్యుల నుంచి సామాన్యుల వరకు..పండితుల నుంచి పామరుల వరకు అందరికీ అర్థమయ్యే భాష..మధురమైన జ్ఞాపకం ఫొటో. క్లిక్..క్లిక్..క్లిక్..మనిపించే గమ్మత్తయిన చప్పుడుతో క్షణాల్లో సుందర దృశ్యంలా ఆవిష్కృతమవుతుంది.

మనసును మీటే ఛాయాచిత్రం

మదిలో ప్రక్షిప్తం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



రాయవరం(మండపేట): తీరిక వేళల్లో చిన్ననాటి ఫొటోల ఆల్బమ్ చూసుకుంటూ..నాటి జ్ఞాపకాల పేజీలను ఒక్కొక్కటిగా తిరగేస్తుంటే మెల్లగా పసితనంలోకి జారిపోతాం. పొడవాటి చొక్కాలు..లూజు నిక్కర్లు..బుట్టబొమ్మల్లాంటి గౌన్లు..పొడవాటి పావడాలు..పిలక జడలు..ఇలా మనని మనం చూసుకుంటూ..మురిసిపోతుంటే అదో అందమైన అనుభూతి. కెమెరా పితామహుడు డాగురేకు పేటెంట్ లభించిన రోజును ఏటా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

విలక్షణమైన కెమెరాలు...

ప్రజల సమస్యలను పత్రికల ద్వారా అధికారులు, పాలకుల దృష్టికి తేవడంలో ఫొటోకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ల రాకతో కెమెరాల ప్రాభవం కాస్త తగ్గినా విలక్షణమైన ఫొటోలకు మాత్రం స్టూడియోలు, కెమెరాలను ఆశ్రయించక తప్పదు. రోలికార్డ్, రైస్ ల్యాండర్, రోలీ ఫ్లెక్స్, నికాన్, కేనన్ వంటి ఎన్నో కంపెనీల కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. రూ.వేల నుంచి రూ.లక్షల విలువ చేసే కెమెరాలు లభ్యమవుతున్నాయి.


ఫొటోగ్రఫీ చేస్తున్న బాలుడు


నువ్వా..నేనా అన్నట్లుగా పోరు సలుపుతున్న కోడిపుంజులు


పూలతేనె కోసం సీతకోక చిలుక ఆత్రం


ఏజెన్సీలో ప్రకృతి సోయగం


లేటెస్ట్ టెక్నాలజీతో వచ్చిన డ్రోన్ కెమెరా

బ్లాక్ అండ్ వైట్ నుంచి డ్రోన్‌ల వరకూ..

ఫొటోగ్రఫీ పదం గ్రాఫోన్ అనే పదం నుంచి పుట్టింది. గ్రాఫోన్ అంటే రాయడం, చిత్రించడం అని అర్థం. మొదటిసారిగా 1826లో ఫ్రెంచి శాస్త్రవేత్త జోసఫ్ నైసిఫర్ నిస్సీ కనిపెట్టిన మొదటి కెమెరా పరికరంతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ ఇంతింతై వటుడింతై అన్న చందంగా రీలు నుంచి డిజిటల్ పరిజ్ఞానానికి మారింది. లెన్సుల ప్రవేశం తర్వాత ఎంతో దూరంలో ఉన్న దృశ్యాలను కూడా నాణ్యత తగ్గకుండా ఫొటోలు తీసే సౌలభ్యం వచ్చింది. ఇక సెల్‌ఫోన్‌లో బ్యాక్, ఫ్రంట్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాక సెల్ఫీ మార్గం పట్టింది. ఇటీవల కాలంలో నాలుగు వైపులా రెక్కలతో ఆకాశంలో ఎగిరే చిత్రాలు, వీడియో తీసే డ్రోన్ కెమెరాలు రంగం ప్రవేశం చేసి ఫొటోగ్రఫీ తీరునే మార్చేశాయి.


ఏటిగట్టు... మునమర్రం జట్టు... అట పట్టు

ఫీల్డ్ కెమెరా నుంచి ఫ్లాష్ ఇన్ బిల్ట్ వరకు


ప్రత్తిపాడుకు చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ సలాది కృష్ణ సేకరించిన నాటి ఫీల్డు కెమెరా నుంచి నేటి ప్లాష్ ఇన్ బిల్ట్ కెమెరాలు

ప్రత్తిపాడు : ముసుగు వేసి ఫొటో తీసే ఫీల్డు కెమెరాల స్థానే నేడు జేబులో ఇమిడే కెమెరాలు, సెల్‌ఫోన్ కెమెరాలు, స్కై కెమెరాలు వంటివి మార్కెట్లో లభ్యమవుతున్నాయి. 1839లో ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జాక్విన్ ముండే డాగ్యురెట్టి అనే శాస్త్రజ్ఞుడు డాగ్యురెట్టో టైప్ అనే ఫొటోగ్రఫీ ప్రక్రియను కనుగొన్నాడు. ఇంచుమించు అదే సమయంలో ఇంగ్లాండ్‌కు చెందిన విలియం హెన్నీ ఫోర్స్ టల్బుట్ మరో ఫొటోగ్రఫీ ప్రక్రియను కనుగొన్నాడు. డాగ్యురెట్టి ప్రక్రియలో ఫొటో సిల్వర్ కోటెడ్ పేపర్‌పై అత్యంత క్వాలిటీతో ఒకే ప్రింట్‌గా రాగా, ఫోర్స్ టల్బుట్ ప్రక్రియలో గ్లాస్ నెగిటివ్ ఆధారంగా పేపర్‌పై కావలసినన్ని కాపీలు తీసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. కాల పరిణామంలో గ్లాస్ నెగిటివ్స్ ఫిల్మ్‌గా మారాయి. ఇపుడు పనిలేని డిజిటల్ ఫొటోలు ఆవిష్కృతమయ్యాయి.


132 సంవత్సరాల చరిత్ర..

కాకినాడలో చెక్కా బసవరాజు అండ్ సన్స్ 1885లో హ్యాబీగా ఫొటోగ్రఫీని చెక్కా బసవరాజు ప్రారంభించారు. ప్రస్తుతం నాలుగు తరాలుగా ఫొటోగ్రఫీలో చెక్కా బసవరాజు కుటుంబం రాణిస్తుంది. జిల్లాలో 4వేలకు పైగా ఫొటో స్టూడియోలు, సుమారు 20కి పైగా కెమెరా, ఫొటో స్టూడియో దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఆరు వేల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.



ఏజెన్సీలో చలి కాగుతున్న కుక్క పిల్లలు


సేదతీరుతున్న కోతులు

ప్రకృతి రమణీయం


కోరుకొండ పొలంలో పక్షుల కిలకిలారావాల దృశ్యాన్ని కెమేరాలో బంధించిన కర్రి వెంకట్.

కోరుకొండ : కోరుకొండలోని తల్లిబిడ్డ ఆసుపత్రి ప్రక్కన ఉన్న కర్రి వెంకి స్టూడియో అధినేత వెంకట్ తీసిన ఫోటో ఇది. మండల ఫోటో గ్రాఫర్స్ యూనియన్ మాజీ ఆధ్యక్షుడైన కర్రి వెంకట్ తీసే ఫోటోలు ప్రాకృతిక, ఆధ్యాత్మికత భావాలను కన బరుస్తాయి. ఆయన తీసిన చక్కని చిత్రమిది.


కర్రి వెంకట్

మారిన ఫొటోగ్రాఫర్ల జీవన చిత్రం

అంగర(కపిలేశ్వరపురం): డార్క్ రూం నుంచి అధిక ఓల్ట్స్‌లో సైతం ఫోటో తీయగలిగే స్థాయికి ఫొటోగ్రఫీలో సాంకేతికత పెరిగింది. ఈ క్రమంలో ఒకే ప్రదేశానికి కెమేరాలు పరిమితం చేయాల్సిన అవసరం పోయి అర చేత్తో ఎక్కడ నుంచైనా ఫోటో తీసుకునేటంత యంత్ర పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫొటోగ్రఫీపై ఆధారపడే వారి జీవిత విధానంలో కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.

ఆదరణ తగ్గడంతో జెరాక్స్, వీడియో షూటింగ్ వంటి అనుబంధ వ్యాపారాలపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధిక పిక్సల్స్ గల స్మార్ట్‌ఫోన్‌లు విస్తారంగా ఉనికిలోకి వచ్చాక ఎన్ని ఫోటోలైనా తీసుకునే వీలు కలుగుతుంది. అలా ఫోటోలు దిగడం.. వాట్సయాప్, ఫేస్‌బుక్‌లలో అప్‌లోడ్ చేసుకోవడం.. క్షణాల్లో జరిగిపోతుంది.


చిక్కం శ్రీనివాస్ కెమేరాకు చిక్కిన చెక్కదిమ్మపై వాలిన తూనీగ

ముప్పై ఏళ్లుగా ముగ్గురూ.. ఒక్కటై

1986 ఆగస్టు 16న ప్రారంభమైన కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామానికి చెందిన పద్మాలయా ఫోటో స్టూడియో ఫోటో గ్రాఫర్ల జీవన విధానాన్ని స్పష్టం చేస్తుంది. ఈ స్టూడియోను గ్రామానికి చెందిన అన్నదమ్ములు చిక్కం శ్రీనివాస్, నరసింహారావు, కాశీ విశ్వనాథంలు ముప్పైఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలు కంట పడితే తన కెమేరాలో బంధించడం చిక్కం శ్రీనివాస్‌కు అలవాటు. అలా తాను తీసిన ఫోటోలకు 2015 సెప్టెంబరు 13న మండపేటలో జోనల్ స్థాయి ఫోటో టేకింగ్ పోటీల్లో శ్రీనివాస్ తీసిన ఫోటో ప్రథమ బహుమతి లభించింది.

ప్రోత్సాహం కరువైంది



ఫొటోగ్రఫీపై వేలాది మంది జీవిస్తున్నారు. నైపుణ్యం ఉన్నా తగిన ప్రోత్సాహం లేదు. కెమేరా ధరలు రూ.లక్షల్లో పలుకుతున్నాయి. ఫొటోగ్రాఫర్లను వృత్తిదారులుగా గుర్తించి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి.

–చిక్కం శ్రీనివాస్, పద్మాలయ స్టూడియో, అంగర

ప్రభుత్వ సహకారం అవసరం..

ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వ సహకారం అవసరం. టెక్నాలజీ అభివృద్ధి చెందడం మంచిదే కానీ ఫొటోగ్రాఫర్ల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆండ్రాయిడ్ ఫోన్లు రావడంతో మాకు పనితగ్గింది.

– చిట్టూరి దుర్గాప్రసాద్, ఫొటోగ్రాఫర్, వెదురుపాక, రాయవరం మండలం

రీళ్లు తిరిగినట్టు మారిపోయింది...

ఫొటోగ్రఫీలో ఇటీవల కాలంలో వేగవంతమైన అభివృద్ధి జరిగింది. టెక్నాలజీ ఎంత వేగవంతంగా మారినా ఫొటోగ్రాఫర్ల జీవితాలు అభివృద్ధి చెందడం లేదు. నాలుగు తరాలుగా ఫొటోగ్రఫీనే వృత్తి, ప్రవృత్తిగా మార్చుకున్నాం.

– చెక్కా రాంబాబు, మండపేట, జిల్లా గౌరవ అధ్యక్షులు,

ఇదేమి విచిత్రమో

- హడావుడి పనులు-నాణ్యతకు తిలోదకాలు
- ఎన్నికల మహిమ

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలొచ్చేశాయి... ఓటర్లకు ఓట్ల గాలం వేయడానికి పాలకులు సిద్ధమైపోయారు. ఇన్నాళ్లూ డ్రైనేజీల్లో పూడిక తీయడానికి, పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి తీరికలేని అధికారులు, కాంట్రాక్టర్లకు ఉన్నట్టుండి చిత్రంగా వీధులపై ప్రేమ పుట్టుకొచ్చింది. ఇదిగో ఇలా హడావిడిగా డ్రైనేజీ పనులు చేపట్టేస్తున్నారు. అయితే హడావిడిలో పడి నాణ్యతకు తిలోదకాలిచ్చేస్తున్నారు. డ్రైనేజీలో నీరు, బురద ఉండగానే డ్రైనేజీ పనులు చేపట్టడాన్ని చూసిన జనం ఇవేం పనులని విస్తుపోతున్నారు. నాణ్యతలేకుండా తూతూమంత్రంగా పనులు చేసి అయ్యిందనిపించ వద్దంటూ వేడుకుంటున్నారు.


ఈ ఎన్నికలు ఈ రోడ్డు విస్తరణకు మోక్షం మరి ఈ కాల్వకు మోక్షం ఎప్పుడో


రేచర్లపేటలో మరిడమ్మతల్లి వీధిలో ఎప్పుడో చేయాల్సిన రోడ్డు విస్తరణ పనులు కార్పొరేషన్ ఎలక్షన్ ఉండడంతో పూర్తి చేస్తున్న దృశ్యం. (పై చిత్రం)
ఇంటి ముందు బురద, దోమలు, దుర్వాసనతో నిండి ఉన్న కాల్వలతో మరిడమ్మతల్లి వీధి పరిస్థితి. (దిగువ చిత్రం)


జె.రామారావుపేట మార్కెట్‌వీధిలో డ్రైనేజీ వేయడానికి మొత్తం రహదారినే ఇలా బంద్ చేశారు


జె.రామారావుపేట మార్కెట్‌వీధిలో యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పనులు చేపడుతున్న దృశ్యం


ఎన్నికలు ఉండడంతో పొక్లెయిన్‌తో రోడ్డు విస్తరణ పనులు


రేచర్లపేట సమీపంలో కంటవారి వీధిలో మూడు రోజుల క్రితం పూర్తయిన రోడ్డు విస్తరణ

నాట్యదీపిక

- జట్టుకూలి కూతురు.. కూచిపూడిలో మేటి
- 15 వసంతాల ప్రాయంలో 60 ప్రదర్శనలు
- కూచిపూడి అరంగేట్రం నేడు


కొల్లి దీపిక

రాజమహేంద్రవరం కల్చరల్ : ‘గడ్డికోసుకునే పిల్లకి ‘గవన్నేరు’ మొగుడు కావాలా?’ 1967లో విడుదలైన పూలరంగడు సినిమాలో కథానాయకుడి ప్రశ్నకు ‘ఏం కాకూడదా?’ అంటూ అంత దీటుగా సమాధానం ఇస్తుంది కథానాయిక. నగరంలోని శ్రీవేంకటేశ్వర జనరల్ మార్కెట్‌లో ఏరోజు వేతనం ఆరోజు తెచ్చుకునే కొల్లి అప్పలనాయుడు ఓ జట్టుకూలీ. ఆయనకు ఇద్దరు అమ్మాయిలు. రెండో అమ్మాయి కొల్లి దీపికకు నాట్యంలో ఉన్న అభినివేశాన్ని గుర్తించి, ఆమెకు పదో ఏడు నుంచి అప్పలనాయుడు నాట్యంలో శిక్షణ ఇప్పిస్తున్నాడు. తండ్రి ప్రోత్సాహం, గురువుల ఆశీస్సులతో ఇప్పటికి 60 ప్రదర్శనల్లో పాల్గొన్న కొల్లి దీపిక శనివారం సాయంత్రం, ఆనం కళాకేంద్రంలో అతిరథ మహారథుల మధ్య పూర్తి స్థాయి కూచిపూడి అరంగేట్రానికి సిద్ధమవుతోంది.

ప్రాథమిక స్థాయి నుంచి..

ధవళేశ్వరం, ప్రగతి పాఠశాలలో వార్షికోత్సవాలు, ఇతర సందర్భాల్లో దీపిక వెస్టర్న్ డ్యాన్సుల బృందంలో పాల్గొనేది. దీపికలోని తపనను గుర్తించిన పాఠశాల కరస్పాండెంట్ జీఎస్ నాగరాజు దీపికను రాధాకృష్ణ కళాక్షేత్రలో ప్రవేశపెట్టారు. సంస్థ నిర్వాహకులు గోరుగంతు నారాయణ, ఉమాజయశ్రీలు చిన్నారిలో ప్రతిభను గుర్తించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అయినప్పటి నుంచి దీపికలో జిజ్ఞాస మరింత పెరిగింది. స్కూలుకు వెళ్లి వస్తూ నాట్యానికి సంబంధించిన ముద్రలను, ఇతర అభినయాంశాలను గుర్తుచేసుకుంటూ ఉండేది. రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో జరిగిన 12 గంటల నిర్విరామ సప్తనృత్యరూపకాల్లో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ వరల్డ్ రికార్డ్స్, వండర్ బుక్ సంస్థల నుంచి ప్రశంసాపత్రాలను అందుకుంది.

దూరదర్శన్ అందెలరవళిలో పాల్గొని, ప్రముఖుల ప్రశంసలను అందుకుంది. సిమ్లాలో జరిగిన అంతర్జాతీయ నృత్యపోటీల్లో దీపిక పాల్గొన్న బృందం కూచిపూడిలో ప్రథమ స్థానాన్ని గెలుచుకుంది.

కూచిపూడి అరంగేట్రం అంటే...

కూచిపూడి నాట్యంలో శబ్దం, తరంగం, పథం దిల్లానా ఆదిగాగల నాలుగు అంశాల్లో ప్రావీణ్యం సంపాదించుకుంటే, అరంగేట్రానికి అర్హత లభిస్తుంది. ఈ దిశలో కొల్లి దీపిక వడివడిగా అడుగులు వేస్తూ రేపటి నాట్యసౌధానికి పునాదులను తయారు చేసుకొంటోంది. భవిష్యత్తులో సాటిలేని మేటి నృత్య కళాకారిణి కావాలన్న తన కలను సాకారం చేసుకోవడానికి సిద్ధమవుతోంది.